01 page 8_01 page 8.qxd 07-03-2026 PM 11:03 Page 1

కర్నూలు | నంద్యాల వార్త
8 మార్చి 2026 ఆదివారం పేజీలు 4

మాదక ద్రవ్యాల నియంత్రణే లక్ష్యంగా.. ఆపరేషన్ వజ్రప్రహార్

: కర్నూలు బంగారు పేటలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్..
కర్నూలు మార్చి 07 ప్రభాతవార్త ప్రతినిధి :

రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, ఈగల్ ఐజి ఆకే రవికృష్ణ, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ల ఆదేశాల మేరకు ఆపరేషన్ వజ్ర ప్రహార్ కార్యక్రమంలో భాగంగా కర్నూలు పట్టణంలోని బంగారు పేటలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా ఆధ్వర్యంలో కర్నూల్ సివిల్ పోలీసులు, ఎక్సైజ్ శాఖ, ఈగల్ టీం పోలీసులు కలిసి డ్రోన్ కెమెరా సహాయంతో నిర్వహించారు. ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లో 350 లీటర్ల నా బెల్లం ఊటను, 50 లీటర్ల నాటుసారాను గుర్తించి ధ్వంసం చేశారు. ఈసందర్భంగా అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా మాట్లాడుతూ.. డ్రగ్స్ మరియు మాదక ద్రవ్యాలకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు. నేర నియంత్రణ తో పాటు డ్రగ్స్ ఫ్రీ స్టేట్ గా మార్చేందుకు ఆపరేషన్ వజ్ర ప్రహార్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు . యువతను ప్రభావితం చేస్తున్న గంజాయి, డ్రగ్స్, నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నారన్నారు. అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే డయల్ 112 లేదా డయల్ 100 లేదా ఈగల్ టోల్ ఫ్రీ 1972కు సమాచారం ఇవ్వాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఇటువంటి కార్డన్ సెర్చ్ ఆపరేషన్లు కొనసాగుతాయన్నారు. జిల్లా ఎక్సైజ్ అధికారి సుధీర్ బాబు మాట్లాడుతూ.. నాటు సారా తయారి పై కేసులు నమోదు చేసి అరెస్టులు చేస్తున్నామన్నారు. ఇంకా కొందరు ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడుతున్నారన్నారు . జీవనోపాధి కోసం ప్రభుత్వం పలు అవకాశాలు కల్పిస్తుందన్నారు. ఇప్పటికైనా మారాలన్నారు. కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ మాట్లాడుతూ.... నాటుసారా తయారు చేయడం మానుకోవాలన్నారు. పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించి చదివించుకోవాలన్నారు. మార్పు రాకపోతే వదలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి సుధీర్ బాబు, కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్ , ఎ ఈ ఎస్ రామకృష్ణా రెడ్డి, కర్నూల్ పట్టణ సిఐలు నాగరాజారావు, శేషయ్య, చంద్రబాబు నాయుడు, తేజ మూర్తి, పార్థసారథి, మన్సురుద్దీన్ , ఎక్సైజ్ సీఐలు చంద్రహాస్, రాజేంద్రప్రసాద్, జయరాం నాయుడు, ఈగల్ టీం ఎస్సై సుజన్ కుమార్ ఎస్ఐలు, సంబంధిత పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

తలసరి ఆదాయంపై.. ప్రత్యేక దృష్టి

: అభివృద్ధి లక్ష్యాల.. సూచికల్లో మరింత పురోగతి సాధించాలి
: ప్రభుత్వ శాఖలు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశం
: పబ్లిక్ పర్సెప్షన్ మెరుగుపరిచేలా క్షేత్ర స్థాయి పర్యవేక్షణ పెంచాలని సూచన

కర్నూలు, మార్చి 07, ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో తలసరి ఆదాయాన్ని పెంచడంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు , జిడిడిపి మరియు జిల్లా కీలక పనితీరు సూచికలపై వ్యవసాయ అనుబంధ శాఖలు, రవాణా, ఐసిడిఎస్, సంక్షేమం, టూరిజం, ఆర్టీసీ, పరిశ్రమలు, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్, రోడ్లు-భవనాలు తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తలసరి ఆదాయాన్ని పెంచే దిశగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ స్పష్టమైన ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని సూచించారు. జిల్లా భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా లక్ష్యాలను నిర్ణయించుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల సూచికల్లో మంచి పురోగతి ఉన్నప్పటికీ మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. సాగునీటి ప్రాజెక్టుల ద్వారా సాగుభూమి విస్తీర్ణాన్ని పెంచి రైతుల ఆదాయాన్ని మెరుగుపరచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యవసాయ అనుబంధ శాఖలు, పరిశ్రమలు, టూరిజం తదితర రంగాల ద్వారా తలసరి ఆదాయం పెంచే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి శాఖలోని ముఖ్య అంశాలు, బడ్జెట్ వివరాలు, ఆన్‌లైన్ సేవలపై క్లుప్తంగా అట్ ఎ గ్లాన్స్" నివేదికను సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. టీనేజ్ ప్రెగ్నెన్సీ సమస్యను నియంత్రించేలా కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని పేర్కొన్నారు. పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ విషయంలో జిల్లాను వెనుకబడనీయకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ శాఖలు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. జిల్లాలో హాస్టళ్ల నిర్వహణ, ఐసిడిఎస్, వైద్య ఆరోగ్య శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఆయా శాఖల అధికారులు ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించి పనితీరును మెరుగుపరచుకోవాలని సూచించారు. జిల్లాలో టీనేజ్ ప్రెగ్నెన్సీని నియంత్రించేందుకు ఐసిడిఎస్ పీడీ, డీఎంహెచ్ఓలు కలిసి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆదేశించారు. పబ్లిక్ పర్సెప్షన్‌లో నెగిటివ్ ఫీడ్‌బ్యాక్ వస్తున్న శాఖల అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి సమస్యలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. హాస్టళ్లు, పాఠశాలలను ఎంపికిఓలు వారానికి ఒకసారి తనిఖీ చేసి ఫోటోలు పంపాలని ఆదేశించారు. కింది స్థాయి సిబ్బంది క్షేత్రస్థాయిలో ప్రజలతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీపీఓ భారతి, డీఎంహెచ్ఓ డా. భాస్కర్ రాజు, హౌసింగ్ పీడీ చిరంజీవి, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, డీఈఓ సుధాకర్, డీపీఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విజయాల వైపు.. మహిళా లోకం..!



అంతర్జాతీయ మహిళా దినోత్సవం

కార్యేషు దాసీ, కరణేషు మంత్రీ, రూపేచ లక్ష్మీ, క్షమయా ధరిత్రీ, భోజ్యేషు మాతా, శయనేషు రంభా, షట్ ధర్మ యుక్తా కులధర్మ పత్నీకార్యేషు దాసీ.. ఇంటి పనులను చక్కబెట్టడంలో ఒక సేవకురాలి వలె అంకితభావంతో పనిచేస్తుంది. కరణేషు మంత్రీ.. కుటుంబ విషయాల్లో లేదా ఏదైనా నిర్ణయాలు తీసుకోవడంలో ఒక తెలివైన మంత్రిలా మంచి సలహాలు ఇస్తుంది. రూపేచ లక్ష్మీ తన అందంతో, ప్రవర్తనతో ఇంటికి లక్ష్మీదేవిలా శోభను ఇస్తుంది. క్షమయా ధరిత్రీ.. భూదేవికి ఉన్నంత ఓర్పుతో, సహనంతో కుటుంబాన్ని కాపాడుకుంటుంది. భోజ్యేషు మాతా.. భోజనం పెట్టేటప్పుడు ఒక తల్లిలాంటి ప్రేమను చూపిస్తుంది. శయనేషు రంభా.. ఏకాంత సమయంలో భర్తను రంభలా అలరిస్తుంది. సమాజంలో మహిళకు ఇంత గొప్ప ప్రాధాన్యత కల్పించబడింది.

2లో

కర్నూలు మార్చి 07 ప్రభాతవార్త ప్రతినిధి:

ప్రతి ఏటా మార్చి 8న నిర్వహించుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల సామాజిక, ఆర్థిక, రాజకీయ విజయాలను స్మరించుకోవడానికి మరియు లింగ సమానత్వం కోసం పోరాడటానికి ఒక వేదిక. ప్రస్తుతం మన దేశంలో మహిళల స్థితిగతులు, సవాళ్లు మరియు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వివరాలు ఇలా ఉన్నాయి. దేశంలో మహిళల ప్రస్తుత పరిస్థితి సాధికారత దిశగా అడుగులు పడుతున్నాయి. భారత దేశం ప్రస్తుతం మహిళల అభివృద్ధి నుండి మహిళల నేతృత్వంలోని అభివృద్ధి వైపు పయనిస్తోంది. విద్య, ఆరోగ్యం, డిజిటల్ రంగం మరియు నాయకత్వ పాత్రల్లో మహిళల భాగస్వామ్యం పెరుగుతోంది. లింగ సమానత్వ వరల్డ్ ఎకనామిక్ ఫోరం (2023) నివేదిక ప్రకారం, 146 దేశాల జాబితాలో భారతదేశం 0.643 స్కోరుతో మధ్యస్థ స్థానంలో ఉంది. అభివృద్ధి చెందుతున్న దేశాల సగటు (వారానికి 3536 గంటలు) కంటే భారతీయ మహిళా కార్మికులు సగటున వారానికి 44.4 గంటలు ఎక్కువగా శ్రమిస్తున్నారు.రాజకీయ భాగస్వామ్యంలో భాగంగా చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు మరియు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం ద్వారా మహిళలు నిర్ణయాత్మక పాత్ర పోషిస్తున్నారు.ప్రభుత్వ పథకాలు మరియు రక్షణ చర్యలు మహిళల భద్రత మరియు ఆర్థిక స్వతంత్రం

సర్వర్ మొరాయింపు.. కూలీలు వలస పయనం..!

తుగ్గలి,మార్చి 7,ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల్లో పేదవాడికి ఆసరాగా నిలవాల్సిన ఉపాధి హామీ పథకం ప్రస్తుతం సాంకేతిక సమస్యల సుడిగుండంలో చిక్కుకుంది. గత కొన్ని రోజులుగా ఉపాధి హామీ పనులకు సంబంధించి సర్వర్ పనిచేయక పోవడంతో క్షేత్రస్థాయిలో మస్టర్లు నమోదు కావడంలేదు. దీంతో పనుల కోసం వెళ్ళిన కూలీలు ఉపాధి దొరకక చేసేది ఏమిలేక నిరాశతో వెనుతిరుగుతున్నారు. ఉదయాన్నే పనులకు వెళుతున్నా మొబైల్ యాప్‌లో సాంకేతిక సమస్యలవల్ల కూలీల హాజరు తీసుకోవడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్వర్ ఇబ్బందుల వల్ల తుగ్గలి, ఎద్దులదొడ్డి, కోతికొండ, గ్రామాలతో పాటు పలు గ్రామాలలోని ఉపాధి కూలీలు గ్రామాలలో పని దొరికే పరిస్థితి లేక పోవడంతో బ్రతుకు దెరువు కోసం కూలీలు పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర తదితర ప్రాంతాలకు వలస వెళుతున్నారు. ఉపాధి పని ఉందన్న ఆశతో రొద్దునే వెలుతున్నాం. కాని అక్కడ సర్వర్ రావట్లేదని ఉపాధి కూలీలు చెబుతున్నారు. పని చేసిన మస్టర్లు పడకపోతే పైసలు రావని పనికి వెల్ళడంలేదని పలువురు కూలీలు తెలిపారు. ఇలాగైతే ఊర్లలో ఎలా బ్రతకాలి అందుకే పట్టణాలకు వలస పోతున్నామని వారు తెలిపారు. ప్రభుత్వాలు స్పందించి చర్యలు తీసుకొనక పోతే పల్లెలు ఖాళీ అయ్యే ప్రమాదం ఉందని ఉపాధి కూలీలు ఆంధోళన వ్యక్తం చేవారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం..

: మహిళా హమాలి కూలీలకు ఆటల పోటీలు
కర్నూలు అర్బన్ మార్చి7 ప్రభాతవార్త :

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులో మహిళా హమాలి కూలీల కోసం ప్రత్యేకంగా ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఐద్వా కర్నూలు కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళా కార్మికుల్లో ఉత్సాహాన్ని పెంపొందించడంతో పాటు ఐక్యతను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ పోటీలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ యార్డు చైర్మన్ గోల్కొండ అజ్మత్ బి, వైస్ చైర్మన్ శేషగిరి శెట్టి, ఐద్వా సీనియర్ నాయకురాలు పి. నిర్మలమ్మ, సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ ఆర్. జయలక్ష్మి పాల్గొన్నారు. మహిళా హమాలి కూలీలను ప్రోత్సహించారు. పోటీలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అనంతరం పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి అతిథులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మహిళా కార్మికుల కృషి సమాజ అభివృద్ధికి ఎంతో కీలకమని నాయకులు పేర్కొన్నారు. మహిళల సాధికారత కోసం ఇటువంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్లు సువార్తమ్మ, ఏసన్న, గాండ్ల శ్రీధర్, మహిళా హమాలి కూలీలు మరియు ఐద్వా సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బోరు మంటున్న.. టమోట రైతులు..!

- **దిగజారిన ధరలు...**
- **25కేజీల బాక్స్ రూ.40 నుంచి రూ.50లు**
- **పొలంలో కుందేళ్లకు,ఎలుకలకు ఆహారంగా..**
- **రవాణ ఖర్చులకు సరిపడవని పొలంలోనే..**
- **అప్పుల పాలవుతున్న టమోట రైతులు..**

గత కొన్ని రోజులుగా టమోటా రైతు పరిస్థితి దయనీయంగా మారింది.కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక పోవడంతో రైతు దిగాలు చెందుతున్నాడు.పంటను పొలంలో వదిలి వేయడం వల్ల రాత్రి పూట కుందేళ్లు,ఎలుకలు పంట పై పడి ఆహారంగా తీసుకుంటున్నాయి. ప్రస్తుతం ధరలు ఇలాగే కొనసాగితే పెట్టుబడులు కూడా చేతికి అందక అప్పులు పాలుకవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ ఏడాది ఎంతో ఆశతో రైతులు టమోటా సాగుచేశారు. సాగు ప్రారంభంలో ధరలు బాగా ఉండటంతో కంటికి రెప్పలా పంటను కాపాడుకున్నారు.పంట చేతికి అందే సమయానికి ధరలు పూర్తిగా పడిపోయాయి.ఎమ్మిగనూరు మార్కెట్‌లో 25కేజీల బాక్స్ ధర రూ.40 నుంచి రూ.50లోపే పలుకుతుంది. దీంతో రవాణా ఖర్చులు,పెట్టుబాడులు కూడా చేతికి అందే పరిస్థితి కనిపించడం లేదని రైతులు వాపోతున్నారు.గోనెగండ్ల నుంచి ఎమ్మిగనూరుకు బాక్స్‌కు రూ.20ఆటో చార్జి ఉంటుంది.ఇతర ఖర్చులు మరో రూ.20 వరకు ఉంటాయి,మొత్తం ఒక బాక్స్‌కు రూ.40 పోగా రైతు చేతికి బాక్స్ అమ్మితే రూ.10 చేతికి అందుతుంది.కూలీలు,పెట్టుబడికి అప్పులు కోయాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు.

గోనెగండ్ల,మార్చి,7, ప్రభాతవార్త :

– 50 ఎకరాల్లో టమోటా సాగుః

గోనెగండ్ల మండలంలో బావులు బోర్ల కింద 50 ఎకరాలలో టమోటా పంటను సాగు చేశారు.ఎకరం పంట పెట్టుబడికి దాదాపు రూ.30వేల నుంచి రూ.35వేల వరకు ఖర్చు అవుతుంది.గోనెగండ్ల చెందిన మునిస్వామి,నల్లారెడ్డి,రాజు అనే ముగ్గురు అన్నదమ్ములు,చేరో ఎకరాలో ముగ్గురు ముడు ఎకరాలు టమోటా పంటను సాగు చేశారు.గిట్టు బాటు ధరలేక పోవడం కోసిన పంటను అమ్మకాలు జరిపితే కూలీలకు కూడా సరిపోక పోవడంతో పొలంలోనే వదిలి వేశారు.

– కు ందేళ్లకు,ఎలుకలకు ఆహారంగా ః

రైతులు కష్టించి పండించిన టమోటా పంటకు గిట్టుబాటు ధర లేకపోవడ ంతో పండిన పంటను పొలంలోనే రైతులు వదిలివేశారు.దీంతో కుందేళ్లు,ఎలుకలు ఇతర జంతువులు ఆహారంగా తీసుకుంటున్నాయి. పండిన టమోటా ఎర్రగా ఉండటంతో కుందేళ్లు,ఎలుకలు ఇష్టపడి తింటున్నాయని రైతు మునిస్వామి తెలిపారు.చెట్లకు ఉన్న పంటను అంతాకొరికి పారేశాయని, అమ్మకానికి కూడా పనికి రావని తెలిపారు.

పంట దిగుబడి ఉన్న ధర లేదు :

– మునిస్వామి, టమోటా రైతు గోనెగండ్ల.

గోనెగండ్లలో ఒక ఎకరంలో టమోటా పంటను సాగు చేశాడు.ఎకరంకు రూ.35 వేల వరకు పెట్టుబడి పెట్టాడు.పంట దిగుబడి బాగానే ఉంది.అయితే పంట చేతికి వచ్చే సరికి ధర పడిపోయింది.దీంతో పెట్టిన పెట్టుబడులు పక్కన పెడితే దినసరి కూలీలకు కూడా గిట్టు బాటు కావడం లేదని రైతు బోరుమంటున్నాడు.మార్కెట్‌కు టమోటాను తీసుకువెలితే పలకరించే వాడే లేడు.ఐదు రోజులకు ఒక సారి కోత కొస్తే 300 బాక్స్‌లు దిగుబడి వస్తుంది .కోత కోయాల్సిన కూలీలకు రూ.250 నుంచి రూ.300 వరకు ఇవ్వాలి స్ వస్తుంది.గత రెండు రోజుల క్రితం ఎమ్మిగనూరు మార్కెట్‌లో 100బాక్స్‌లు అమ్మకం జరిపితే వచ్చిన డబ్బులు కూలీలకు సరిపోక మరో రూ.2000అప్పుకోయాలి స్ వచ్చింది అని రైతు మునిస్వామి తెలిపారు.

సీఎం సభకు.. వేగంగా ఏర్పాట్లు

వేల మంది తరలి వస్తారు : ఎమ్మెల్యే కోట్ల

డోన్ మార్చి 7 ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈనెల 9వ తేదీన డోన్ మండలం కొత్త బురుజు గ్రామంలో రాజాముద్రతో నూతనంగా ఏర్పాటు చేసిన పాస్ పుస్తకాలు రైతులకు అందజేయడానికి వస్తున్న చంద్రబాబు నాయుడు కి ఘన స్వాగతం పలకడానికి వేలమంది సభ కు వస్తారు అని ఎమ్మెల్యే కోట్ల ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు శనివారం సీఎం సభ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ ఎస్పీ తో పాటు వివిధ అధికారులతో ఆయన మాట్లాడుతూ పార్కింగ్ ప్రదేశంలో వాహనాలను ఎక్కడెక్కడే నిలబెట్టడానికి ఏర్పాటు చేయాలని అదేవిధంగా అపరిచిత వ్యక్తులు ఎవరు వచ్చినా వారిని నిరోధించాలని అధికారులకు సూచించారు ఎటువంటి చిన్న సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు హేలీ ఫేడ్ ప్రాంగణంలో డాగ్స్ ద్వారా పరిశీలించారు డోన్ కు సుమారు 30 కిలోమీటర్లు దూరంలో ఈ గ్రామం ఉండటం వల్ల పొలాలలోనే అన్ని ఏర్పాట్లను చేసినట్లు పేర్కొన్నారు దాదాపు 3,000 మంది పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు సీఎం సభకు వచ్చిన ప్రజలకు ఎటువంటి సమస్య రాకుండా చూడాలని వచ్చిన ప్రజలకు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు ఏర్పాట్లలో భాగంగా నంద్యాల జిల్లాలో ఉన్నటువంటి అన్ని వివిధ శాఖల అధికారులు కార్యక్రమాలకు వస్తున్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

రైతులకు మజ్జిగ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

డోన్ మార్చి 7 ప్రభాత వార్త

ఈ నెల 9వ తేదీన డోన్ మండల గ్రామానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వస్తున్న సందర్భంగా శనివారం జిల్లా కలెక్టర్ ఎస్పీ గ్రామానికి వెళ్లి సభ ఏర్పాట్లను పరిశీలించారు అక్కడ సభ ఏర్పాట్లలో పనిచేస్తున్న రైతులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు అదేవిధంగా జాతీయ రహదారి నుండి దాదాపు 15 కిలోమీటర్లు వరకు గ్రామపంచాయతీ పనిచేస్తున్నటువంటి కార్మికులకు చేత పంచాయతీ సెక్రెటరీ అధికారులు మరమ్మతులు చేపట్టారు రోడ్డు ఇరవైపులా ఎటువంటి చెత్త చెదారం లేకుండా సచివాలయం అధికారులతో వరమతులు చేపడుతూ అందరికీ వేసవికాలం ఉన్నందువల్ల ఎటువంటి తలెత్తకుండా అన్ని మౌలిక సంగతులు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆమె ఆదేశించారు

మార్కెట్ వేలాల ద్వారా మున్సిపాలిటీకి కోట్ల ఆదాయం

ఆదోని మార్చి 7 ప్రభాతవార్త :

ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని సుంకం వసూలు చేసే ఝాన్సీ లక్ష్మీబాయి మార్కెట్, పశువుల సంత, గొర్రెల సంత మార్కెట్ వేలాల ద్వారా ఆదోని మున్సిపాలిటీకి రూ.1 కోటి 14 లక్షల 50 వేల రూపాయల ఆదాయం వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ నయూం అహ్మద్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ నాసిర్ హుస్సేన్, రెవిన్యూ ఆఫీసర్ బేబీ తెలిపారు. శనివారం ఆదోని మున్సిపల్ కౌన్సిల్ భవనంలో మార్కెట్ వేలాలను నిర్వహించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మూడోసారి నిర్వహించిన మార్కెట్ వేళాలు ఎవరు ఊహించని విధంగా ఒకటే రోజులో మున్సిపల్ అధికారులు నిర్వహించారు. గతంలో మార్కెట్ వేళాలు వాయిదాలు వాయిదాలతో గుత్తేదారుల మధ్య రణ రంగాన్ని తలిచే విధంగా వేలం పాటలు జరిగేవి. అయితే ఎలాంటి హంగు ఆర్భాటాలు లేకుండా వేలం పాటలో పాల్గొన్న గుత్తేదారులు సాల్వెన్సీ సర్టిఫికెట్ తో పాటు ధరావత్తును చెల్లించి గుత్తేదారితో పాటు మరో ఇద్దరు వేలంపాటలకు హాజరయ్యారు. వేలం పాటల్లో ఎలాంటి సంఘటనలు జరగకుండా, గతంలో బకాయిలు ఉన్న గుత్తేదారులు వేలంపాటలో పాల్గొనకుండా మున్సిపల్ అధికారులు కట్టుదిట్టమైన నియమాలతో వేలం పాటలను నిర్వహించారు. ఆదోని ఝాన్సీ లక్ష్మీబాయి కూరగాయల మార్కెట్లో దుకాణాల ద్వారా, సైకిల్ స్టాండ్, వాహనాల ద్వారా 2026 27 వ సంవత్సరానికి గాను సుంకం వసూలు చేసేందుకు లక్ష్మమ్మ అనే గుత్తేదారురాలు రూ.80.50 లక్షలకు వేలంపాటలో దక్కించుకోగా, పశువుల సంతను రూ. 23.60 లక్షలకు సుశీలమ్మ, గొర్రెల సంతను రూ. 10.33 లక్షలకు లక్ష్మమ్మ దక్కించుకున్నారు. వేలం పాటలు వాయిదా పద్ధతి లేకుండా ఒకేరోజులో వేలాలను నిర్వహించడం మంచి నిర్ణయమని ప్రజలు కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు చంద్రమోహన్, శ్రీనివాసులు, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

శిల్పా మహిళా సహకార్..నంద్యాల మహిళల గుండెచప్పుడు..!

– సేవలో మామకు తగ్గ కోడలు.. – పేద మహిళలను స్వశక్తితో నిలబెట్టిన నాగిని రవి సింగారెడ్డి

నంద్యాల, మారార్చి 7, ప్రభాతవార్త ప్రతినిధిః నంద్యాలలో ఎందరో పేద మహిళలు ఇబ్బందులు పడేవారు కుటుంబాన్ని పోషించాలంటే ఒక్కరి వల్ల సాధ్యం కాని పరిస్థితి మహిళల్లో ప్రతిభ ఎంతో దాగి ఉన్నా అపన్న హస్తం భరోసా ఇచ్చేవారు కరువయ్యారు. వివిధ రంగాల్లో ఎంతో మెలకువలు ఉన్న మహిళలు ఆర్థికసమస్యలతో వారి ప్రతిభను కనబరచలేకపోయారు. మహిళలకు అపద్బాంధు వుడిలా రాజకీయాల్లోకి రంగప్రవేశంచేసిన శిల్పా మోహన్‌రెడ్డి దృష్టిలో పడ్డారు. మారుమూల గ్రామ రైతు కటుంబంలో జన్మించి కష్టం విలువ తెసుకొని అంచలంచలుగా ఆర్థికంగా నిలదొక్కుకొని నాలా ఏవరు ఆర్థిక ఇబ్బందులు పడరాదన్న ఆలోచన చేశారు. కుటుంబం బాగుండాలంటే ఇల్లాలు పాత్ర ఘనమైందిగా భావించారు. ఎందరో అక్కా చెల్లెలు వివిధ రంగాల్లో ప్రతిభ ఉన్నా ఆర్థికంగా లేకపోవడంతో ఆర్థికపరిస్థితులతోనే నెట్టుకొచ్చారు. నంద్యాలలో మహిళలు పడుతున్న ఇబ్బందులు పడుతున్న వారి ప్రతిభాపాటవాలు వెలికితీస్తే వారి కుటుంబాలు బాగుపడతాయన్న ఆలోచనతో శిల్పా మహిళా సహకార్ ఏర్పాటుచేసి ఎందరో మహిళలకు ఆర్థికంగా ఆదుకొని వారి జీవితాల్లో వెలుగులు నింపారు. ఇది ఒక మహిళా పక్షపాతి ఆలోచన. మానవతావాది. మానస పత్రిక ఆయన ఏవరో కాదు, ఒక సాధారణ మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చి అత్యున్నత స్థానానికి ఎదిగిన ఒక రాజకీయ కేరటం. మాజీ మంత్రి వర్యులు శిల్పా మోహన్‌రెడ్డి. ఆయన మనసులో మహిళలను ఏదో ఒక విధంగా ఆర్థికస్వాలంబన దిశగా తీసుకొని వెళ్లాలనే ఆలోచనే ఈశిల్పా మహిళా సహకార్ స్థాపనకు ప్రధాన కారణం. 2010 ఈసంఘాన్ని రిజిస్ట్రేషన్ చేయించి కేవలం మహిళలకు మాత్రమే అతితక్కువ వడ్డికి అనగా ప్రారంభంలో పావలా వడ్డీతో రూ.5 వేల నుండి రుణాలు ఇవ్వడం జరిగింది, కాల క్రమేణ వడ్డీ తక్కువగా ఉండడం వల్ల సంఘం నష్టాల్లో ఉండడం వల్ల కొంత వడ్డీ పెంచాలని సహకార శాఖ సూచించడంతో 8శాతం వడ్డీతో ప్రస్తుతం రూ.25 వేల వరకు కేవలం ఒకరికి ఒకరు పూచీ అనే విధానంతో సులభ వాయిదాల పద్దతిలో రుణాలు అందిస్తున్న ఏకైక సహకార సంఘం. ఈసంఘం 9 మంది మహిళా పాలక మండలి సభ్యులతో, 16 మంది మహిళా సిబ్బందితో విజయవంతంగా సేవలు అందిస్తుంది. మహిళల ఇంటివద్దనే ఆర్థిక సేవలు అందించడం వల్ల ఇక్కడ రుణాలు తీసుకోవడానికి మహిళలు మొగ్గుచూపుతున్నారు. 10 వేల మందికి పైగా సభ్యత్వం ఉన్నటువంటి ఈ సంఘం రుణాలతో పాటు రికరింగ్ డిపాజిట్‌లను

ప్రోత్సహిస్తు మహిళలను ఆర్థికంగా ఎదిగేవిధంగా కృషిచేస్తుంది. అంతేకాక నంద్యాల, పరిసర ప్రాంత మహిళలకు ఉచిత కుట్టు శిక్షణతో పాటు మగ్గం వర్కు, బుట్టల అల్లకం, శుభకార్యాలకు మెహెంది పెట్టడం లాంటి కార్యక్రమాలు చేపట్టి ఎందరో మహిళలు స్వయంగా సంపాదిందుకొని వారి ఉనికిని చాటేవిధంగా కృషిచేస్తున్నారు. సంస్థ చైర్మన్ నాగిని రవి సింగారెడ్డి ఎంత బిజిగా ఉన్నప్పటికి ప్రతినెల తప్పకుండా ఎంతమంది ధరకాస్తు చేసుకుంటే అంతమంది మహిళలకు రుణాలు అందిస్తు వారి పిల్లల చదువుకు, వ్యాపారాలకు గృహ అవసరాలకు ఒకటేమిటి చెప్పుపోతే ప్రతిదాంట్లోపేరు వినిపించే శిల్పా మహిళా సహాకార్ సేవలో మొదటిస్థానం సంపాదించుకుంది అని గర్వంగా చెప్పవచ్చు. అలాగే మహిళల మనసులో మొదటిస్థానం కలిగి ఉందని చెప్పడంలో ఆశ్చర్యం లేదు. ఈసంఘం కార్యకలాపాలు అన్ని స్వయంగా పర్యవేక్షిస్తు అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నటువంటి శిల్పా నాగినిరెడ్డి, మామకు తగ్గ కోడలుగా గుర్తింపు పొందారు. నంద్యాల మహిళల తరుపున "ప్రపంచ మహిళా దినోత్సవ" శుభాకాంక్షలు తెలుపుతున్నాం.

పన్నులు సకాలంలో చెల్లించేలా చూడండి

– ఎంపీడీఓ జ్యోతి

దేవనకొండ, మార్చి 07, ప్రభాతవార్త; ప్రజలు ఇంటి పన్నులు సకాలంలో చెల్లించేలా సచివాలయ, పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ జ్యోతి ఆదేశించారు. శనివారం మండలంలోని మాచాపురం గ్రామంలో ఎంపీడీఓ పర్యటించారు. సచివాలయం, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ సచివాలయాలకు వచ్చే ప్రజల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా నడుచుకోవాలన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలన్నారు. ఏవైనా అవకతవకలు జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. యూనిఫైడ్ సర్వేపై సచివాలయ అధికారులకు పలు సూచనలు చేశారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి

– సొసైటీ చైర్మన్ రాజశేఖర్‌గౌడ్

దేవనకొండ, మార్చి 07, ప్రభాతవార్త; దేవనకొండ సహకార సొసైటీలో మండలంలోని పంట రుణాలు తీసుకున్న రైతులు ఈనెల 31వ తేదీలోపు చెల్లించాలని సొసైటీ చైర్మన్ రాజశేఖర్‌గౌడ్ అన్నారు. శనివారం ఆయన స్థానిక కార్యా లయంలో విలేకరులతో మాట్లాడుతూ సొసైటీ పరిధిలో 134 మంది చెల్లింపుల్లో మొండి బకాయిలు ఉన్నారని, సుమారు రూ.9 కోట్ల మేర రికవరీ కావాల్సి ఉందన్నారు. మొండి బకాయిదారులు రుణాలను చెల్లించి సహకార సొసైటీ అభి వృద్ధికి సహకరించాలన్నారు. మార్చి 31వ తేదీలోపు రుణాలు చెల్లించకపోతే లీగల్ నోటీసులు జారీ చేస్తామని తెలియ జేశారు. సొసైటీలో రుణాలు తీసుకుని మరణించిన రుణ గ్రహీతల రుణ విముక్తి కోసం సహకార రాజీ పరిష్కార పథకం అమలులో ఉందని, దీనిద్వారా రాజీ పరిష్కారం చేసుకోవాలని సూచించారు.

బాల్యంలో పెళ్లి వద్దు...

– బాల్య వివాహాలతో జీవితాలు నాశనం

హొళగుంద, మార్చి 07, ప్రభాతవార్త; బాల్యంలో పెళ్లి వద్దు... బాల్య వివాహాలతో జీవితాలు నాశనమవుతాయని ఎంవీ ఫౌండేషన్ సభ్యులు, పంచాయతీ కార్యదరి నాగరాజు, పాఠశాల హెచ్ఎం నరసింహారెడ్డి, డిజిటల్ అసిస్టెంట్ ప్రసన్న పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని గజ్జహళ్లి గ్రామంలో ఎంవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులతో కలిసి బాల్య వివాహాల నియంత్రణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహం నిషేధ చట్టం 2006 ప్రకారం, అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తి కాకుండా పెళ్లి చేయడం నేరమని ప్రజలకు వివరించారు. బాల్య వివాహాలను ప్రోత్సహించినా, చేసినా చట్టరీత్యా శిక్షార్హులవుతారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్లు శేషప్ప, అనిల్‌స్వామి, ఐసీడీఎస్ సిబ్బంది సావిత్రి, జ్యోతి, విమల, ఆలూరు మార్కెట్ యార్డు డైరెక్టర్‌నబీరసూల్, గ్రామ ఉప సర్పంచ్ అశోక్, ఎంవీ ఫౌండేషన్ మండల కో ఆర్డినేటర్ సేవ్యానాయక్, గ్రామ ఆర్గనైజర్లు విజయ్, శేఖన్న, ముల్లాసాబ్, భారతి, మల్లీశ్వరి, యువకులు అశోక్, శేఖర్, శరణ్ పాల్గొన్నారు.

శ్రీ బాపూజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు మహిళా దినోత్సవం

హొళగుంద, మార్చి 07, ప్రభాతవార్త; మండలకేంద్రమైన హొళగుందలోని బాపూజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పాఠశాలలో విద్యార్థులతో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ లక్ష్మన్న మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, నేటి బాలలే రేపటి పౌరులుగా రాబోయే తరంలో ఆడ పిల్లలు ఒక మంచి డాక్టర్‌గా, లాయర్‌గా, టీచర్‌గా, కలెక్టర్‌గా, ఇంజనీర్లుగా అన్ని రంగాల్లో ముందుండాలని చెప్పారు. మహిళలపై దౌర్జన్యాలు, అత్యాచారాలు, అవమానాలు చాలా జరుగుతున్నాయని, వీటన్నింటినీ ఎదుర్కొని మహిళలు ధైర్యంగా నిలబడాలన్నారు. అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం చంద్రావతి మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని బాగా చదువుకుని గొప్పగొప్ప స్థాయిలో ఉండాలని, ఈ దేశానికి సేవ చేయాలని, అన్ని సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారికి అండగా.. బుడ్డా ఎమ్మెల్యే

బండిఆత్మకూరు, మార్చి 7, ప్రభాతవార్తః శ్రీశైలం బండిఆత్మకూరు మండల పరిధిలోని ఓంకార దేవస్థానం చైర్మన్ అల్లె బ్రదర్స్ చెన్నారెడ్డి, ఈశ్వర్‌రెడ్డిలు ఈమేరకు వారు మాట్లాడుతూ సోమయాజులపల్లె గ్రామానికి మీనిగ సుకన్య అనే యువతీ సవెరే అప్లాస్టిక్ అనెమీయా అనే ప్రాణాంతక వ్యాధితో బాధపడుతూ ఆర్థికస్తోమత లేక ఆమె జీవితం ప్రశ్నార్థకంగా మారింది. దీంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. ఈసమాచారాన్ని అల్లె బ్రదర్స్‌కు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన మానవత్వంతో స్పందించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి రూ.8 లక్షల ఎల్‌ఓసి చెక్కును బాధితులకు అందజేశారు. హైదరాబాద్‌లోని ఆమెరిక్ అంకాలజి ఇన్స్టిట్యూట్‌లో చికిత్సపొందేవిధంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి చర్యలు తీసుకున్నారు. దీంతో తమ బిడ్డ ప్రాణాలు కాపాడేందుకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి, అల్లెబ్రదర్స్ చెన్నారెడ్డి, ఈశ్వర్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అధార్ క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలి

కొత్తపల్లి, మార్చి 7, ప్రభాతవార్తః ఈనెల 9 నుంచి 13 వరకు జరిగే అధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో మేరి తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 9, మరియు 10వ తేదిల్లో దుదా్యల స్వర్ణ గ్రామ పంచాయితీ నందు, 11న ఎదరుపాడు గ్రామ పంచాయిఈ నందు, 12న మండల కేంద్రం కొత్తపల్లి స్వర్ణ గ్రామ పంచాయితీ నందు 13న శుక్రవారం గువ్వలకుంట్ల స్వర్ణ గ్రామ పంచాయితీ నందు నిర్వహిస్తున్నటు తెలిపారు. కొత్తగా అధార్ నమోదుచేసుకోవాల్సిన వారితో పాటు అధార్ అప్‌డేట్ చేసుకోవాల్సిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గుండెపోటుతో టీడీపీ కార్యకర్త మృత్కి

కొలిమిగుండ్ల, మార్చి 7, ప్రభాతవార్తః కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని రాజినేని పెద్ద మద్దిలేటి (66) అనే వ్యక్తి శనివారం ఉదయం అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న మండల టీడీపీ ప్రచార కార్యదర్శి శివరామిరెడ్డి మృతుని ఇంటివద్దకు వెళ్లికి ఆయన భౌతికకాయానికి నివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులకు టీడీపీ తరుపున ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద మద్దిలేటి ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్థిస్తు ఆయన లేనిలోటును ఆ భగవంతుడు వారికి ఎల్లవేళల అండగా ఉండి కుటుంబ సభ్యులను మంచిమార్గంలో నడిపించాలని ఆశిస్తు కుటుంబ సభ్యులకు టీడీపీ పార్టీ అండదండలుంటాయని తెలిపారు. ఈయన వెంట పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేజిబివిల్లో ప్రవేశాలకు ధరఖాస్తుల స్వీకరణ

కొత్తపల్లి, మార్చి 7, ప్రభాతవార్తః కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం (కేజిబివి) ప్రవేశాల కోసం ఈనెల 12 నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కొత్తపల్లి కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ కృష్ణబాయి శనివారం తెలిపారు. ఈనెల 12 నుంచి ఏప్రిల్ 1 వరకు ధరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. 6 నుంచి ఇంటర్ వరకు ధరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. 6 తరగతిలో 40 సీట్లు, 7 తరగతిలో 3సీట్లు, 9వ తరగతిలో 2 సీట్లు, ఇంటర్ మొదటి సంవత్సరానికి 40 సీట్లు, ఇంటర్ రెండవ సంవత్సరానికి 25 చొప్పున ఖాళీలున్నట్లు ఆమె వివరించారు. ఖాళీ ఉన్న సీట్ల భర్తీకి ఏప్రిల్ 1 వరక ధరఖాస్తు చేసుకోవచ్చున్నారు.ఎంపికైన విద్యార్థుల జాబితా ఏప్రిల్ 13న విడుదలచేసి 13 నుంచి 17 వరకు కస్తూరిబాగాంధీ విద్యార్థుల ధృవపత్రాలు పరిశీలిస్తామన్నారు. బడి బయట ఉన్నవారు డ్రాప్ అవుట్స్ పిల్లలకు ప్రాధాన్యత కల్పిస్తామని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చెందాలి

కొత్తపల్లి, మార్చి 7, ప్రభాతవార్తః ప్రతి ఇంటి నుండి పొదుపు మహిళలు పారిశ్రామిక వేత్తలుగా అభివృద్ధి చెందాలని హాక్టర్స్‌క్ ఎంపోర్మెంట్ సోలుష్యన్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ సుగాలి ఈశ్వర్ నాయక్ మహిళలకు సూచించారు. ఆయన శనివారం మండల కేంద్రం కొత్తపల్లి డిఆర్‌డిఏ వెలుగు కార్యాలయంలో ఏపీఎం పుల్లయ్య ఆధ్వర్యంలో డెవలప్‌మెంట్ బ్యాంక్ అఫ్ సింగపూర్ సహకారంతో మహిళా ఎంటర్‌ప్రైజెస్ డెవలప్‌మెంట్ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ పొదుపు మహిళలు వ్యాపార వృత్తిలో నైపుణ్యాన్ని మేల్కోపాలని వారి ఆలోచన అభిప్రాయాలను వివరించారు. వ్యాపారానికి కావాల్సిన స్థల సేకరణ, పెట్టబడి సమయం విలువ డబ్బును పొదుపుచేసి రోజువారి నెలవారి నిర్వహణచేసి వ్యాపారంలో డబ్బు యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. సివిల్ స్కోర్‌ను నిర్వహించడం, నిజజీవితానికి సివిల్‌స్కోర్ యొక్క ప్రాముఖ్యత ప్రభుత్వ పథకాల గురించి మహిళలకు వివరించారు. ఈకార్యక్రమంలో వెలుగు సిబ్బంది, మరియు పొదుపు మహిళలు పాల్గొన్నారు.

మైపర్‌లో ఘనంగా ఉమెన్స్ డే

కర్నూలు విద్య, మార్చి 7, ప్రభాతవార్తః నగరంలోని ఏ క్యాంపు నందు మైపర్ ఫార్మసీ కళాశాల యందు శనివారం ఘనంగా ఉమెన్స్ డే నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థినిలకు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. మ్యూజికల్ చైర్స్ లెమన్ అండ్ స్పూన్ గేమ్స్, కల్చరల్ ఆక్టివిటిస్, ఉమెన్స్ యొక్క గొప్పతనాన్ని తెలియజేస్తు స్కిట్లు ఉయ్యలవాడ నరసింహారెడ్డి సర్కిల్ నందు వేసి అవేర్నెస్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డా.స్టెల్లా సతీష్ విద్యార్థులకు, గెలుపొందిన వారికి బహుమతులు అందజేసి ఉమెన్స్ డే గురించి వారి యొక్క గొప్పతనాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మానవాభివృద్ధి సూచికల్లో మహిళల స్థానం విస్మరించరానిది

– ఆర్‌యు రెక్టార్ ఆచార్య ఎన్‌టికే నాయక్

కర్నూలు విద్య, మార్చి 7, ప్రభాతవార్తః మానవాభివృద్ధి సూచికల్లో మహిళల స్థానం విస్మరించరానిదని రాయలసీమ యూనివర్శిటి రెక్టార్ ఆచారయ ఎన్‌టికే నాయక్ కొనియాడారు. వర్సిటి ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ మరియు జన విజ్ఞానవేదిక సంయుక్త ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ సెనెట్‌హాలులో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయి ప్రసంగించారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన ఓర్వకల్లు స్వయం సహాయక సంఘాల అధ్యక్షురాలు విజయభారతి ప్రసంగిస్తు విద్యార్థి దశ దాటిన తరువాత చాల సవాళ్లు ఎదురౌతాయని వాటిని అధిగమించినవుడే సాధికారత సాధ్యమవుతుందన్నారు. మరో గౌరవ అతిథి జనవిజ్ఞానవేదిక జాతీయ అధ్యక్షురాలు అంతర్జాతీయ మహిళా దినోత్సవ నేపధ్యాన్ని వివరించారు. తమ తమ రంగాల్లో పురుషులకు ధీటుగా పనిచేసిన చేస్తున్న మహిళలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. పిల్లలకు తొలి గురువుగా వారి శీలనిర్మాణంలో వ్యక్తిత్వ రూపకల్పనలో తల్లిగా మహిళల పాత్ర సాటిలేనిదని వర్శిటి రిజిస్ట్రార్ డా.బి విజయకుమార్ అభిప్రాయపడ్డారు. అకాశంలో సగం, అవకాశాల్లో సగం అంటూ వనితలు అన్నిరంగాల్లో దూసుకుపోతున్నారని వర్శిటి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి విశ్వనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో వర్శిటి కళాశాల ప్రిన్సిపాల్ సుందరానంద పుచ్చ, డా.ఎస్‌వి సునీత, డా.బి కవిత, ఆచార్య సివి కృష్ణారెడ్డి, ఆర్ భరత్‌కుమార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ డా.శ్యామలా సరోజిని, వివిధశాఖల అధ్యాపకులు, విద్యార్థిని విదాయర్థులు పాల్గొన్నారు.

శ్రీవాసాపురం అభివృద్ధికి రూ.1,00,116ల విరాళం

రుద్రవరం, మారార్చి 7, ప్రభాతవార్తః మండల కేంద్రం అప్పనపల్లె ప్రధాన రహదారిలో వెలసిన శ్రీవాసాపురం ఆలయఅభివృద్ధికి రూ.1,00,116లు దాతలు విరాళంగా అందజేశారు. శనివారం శ్రీవాసాపురం వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న భక్తులు భక్తిశ్రద్దలతో కుంకు మార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి గాను యల్లా వత్తుల గ్రామవాస్తవ్యులు పి శేఖర్,వెంకటసుబ్బమ్మ దంపతులు ఇరువురు రూ.1,00,116లను విరాళంగా అందజేశారు. ఆలయ చైర్మన్ సింగతల మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు లింగం వెంకటరంగనాయకులు శెట్టి, కోశాధికారి ఈడిగ కానాల నరసింహులు ట్రెజరీ, ఆలయ ప్రధాన అర్చకులు వారనాసి గోపిశర్మ, శివ, అన్నదాత ఓబులయ్య పాల్గొన్నారు.

విజయాల వైపు.. మహిళా లోకం..!

(మొదటి పేజీ తరువాయి) : కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ చర్యలు చేపడుతున్నాయి అయినా అమలులో అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారు. మహిళల సంరక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ప్రతి జిల్లాకు వన్‌స్టాప్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొత్త పథకాలకు శ్రీకారం చుట్టారు డ్వాక్రా మహిళలకోసం రెండు పథకాల ను ప్రారంభించారు. ఈ నెల 8 న 10 వన్ స్టాప్ సెంటర్లను ప్రారంభిస్తారు. **ఆర్థిక సహాయం:** దీపం 2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు, పెన్షన్లు మరియు స్వయం సహాయక సంఘాల బలోపేతం వంటి చర్యలు కొనసాగుతున్నాయి. చట్టపరమైన హక్కులలో హింస, వివక్ష లేని జీవితం, ఆస్తి హక్కు మరియు సమాన వేతనం వంటి ప్రాథమిక హక్కుల అమలుపై అవగాహన పెరుగుతోంది. భారతదేశంలో మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నప్పటికీ, భద్రత మరియు సామాజిక సమానత్వం విషయంలో ఇంకా సాధించాల్సింది చాలా ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తల్లికి వందనం పథకంలో భాగంగా పాఠశాలకు వెళ్లే పిల్లల తల్లులకు ఏటా ..15,000 ఆర్థిక సాయం అందించనుంది. భారతదేశంలో మహిళలకు రాజ్యాంగం మరియు వివిధ చట్టాల ద్వారా కల్పించబడిన చట్టపరమైన హక్కులు చాలా శక్తివంతమైనవి. 2026 నాటికి అమల్లో ఉన్న ముఖ్యమైన హక్కులు మరియు తాజా మార్పులు చేశారు. నూతన మరియు తాజా హక్కులు (20252026) నారీ శక్తి వందన్ అధినియం (మహిళా రిజర్వేషన్ చట్టం) లోక్‌సభ మరియు రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33 సీట్లు కేటాయించే చట్టం ఆమోదం పొందింది. దీని అమలు 2026 తర్వాత జరిగే నియోజకవర్గాల పునర్విభజన మరియు జనాభా గణన ఆధారంగా ఉంటుంది. ఋతుస్రావ ఆరోగ్య హక్కు జనవరి 30, 2026న సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం, ఋతుస్రావ ఆరోగ్యం అనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద ప్రాథమిక జీవించే హక్కులో భాగం. పాఠశాలల్లో బాలికలకు ఉచిత శానిటరీ ప్యాడ్లు మరియు ప్రత్యేక మరుగుదొడ్లు కల్పించడం తప్పనిసరి. సింథటిక్ కంటెంట్ నిబంధనలు (2026) మహిళల హక్కుల పరిరక్షణలో భాగంగా, ఆన్‌లైన్‌లో మహిళల పట్ల అసభ్యకరంగా సృష్టించే కృత్రిమ మేధ కంటెంట్ లేదా డీప్‌ఫేక్స్ నియంత్రణకు కొత్త ఐటీ నిబంధనలు అమలులోకి వచ్చాయి. ఉచిత న్యాయ సహాయం ఆర్థిక స్తోమత లేని మహిళలు ప్రభుత్వం నుండి ఉచితంగా న్యాయవాది సేవలను పొందే హక్కు కలిగి ఉన్నారు. సామాజిక మరియు ఆర్థిక హక్కులలో ఆస్తి హక్కు తండ్రి ఆస్తిలో మరియు ఉమ్మడి కుటుంబ ఆస్తిలో కుమార్తెలకు కుమారులతో సమానమైన హక్కు ఉంటుంది. ప్రసూతి ప్రయోజనాలు పని చేసే మహిళలు 26 వారాల పాటు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు పొందే హక్కును కలిగి ఉంటారు.గర్భస్రావ హక్కు కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో గర్భాన్ని తొలగించుకునే చట్టపరమైన హక్కు మహిళకు ఉంటుంది. చట్టాలను అమలు చేయడం లో అధికారుల పాత్ర చాలా ముఖ్యం అని ప్రభుత్వాలు గ్రహించాల్సి ఉంది.

ఇచ్చిన హామిలను నేరవేర్చని సిఎం పర్యటనను వ్యతిరేకించండి

– సిపిఐ

బేతంచెర్ల, మార్చి 7, ప్రభాతవార్తః డోన్ నియోజకవర్గానికి సిఎం చంద్రబాబు ఇచ్చిన హామిలను నేరవేర్చకుండా మరో మారు మోసం చేసేందుకు వస్తున్న సిఎం పర్యటనను ముక్తకంఠంతో వ్యతిరేకించాలని సిపిఐ మండల కార్యదర్శి భార్గవ్, సహాయ కార్యదర్శి తాలూక తిరుమలేష్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా శనివారం స్థానిక పాతబస్టాండ్ నందు నిరసన కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో 2014లో డోన్ కేంద్రంగా జాతీయ మైనింగ్ కళాశాలను ఏర్పాటు చేస్తానని హామి ఇచ్చిన సిఎం నేటికి నేరవేర్చలేదన్నారు. అలాగే పత్తికొండ, డోన్ నియోజకవర్గాల్లో 94 చెరువులను నింపుతామని హామి ఇచ్చి నేరవేర్చలేదని ఇలా ఇచ్చిన ప్రతి హామిని నేరవేర్చకపోగా మరోమారు మోసం వస్తున్నారన్న విషయాన్ని ప్రతిఒక్కరు గుర్తించాలన్నారు. ఈపర్యటనను వ్యతిరేకించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్‌కుమార్, సిపిఐ సహాయకార్యదర్శి దస్తగిరి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు న్యాయం జరిగింది మంత్రి బీసీ వల్లనే

కొలిమిగుండ్ల, మార్చి 7, ప్రభాతవార్తః కొలిమిగుండ్ల మండలంలో శనివారం వచ్చిన కొన్ని దినపత్రికల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు చేసిన ఆరోపణలు అవాస్తవాలని మండల టీడీపీ అధ్యక్షులు మూలే రామేశ్వర్‌రెడ్డి తెలిపారు. శనివారం మండల టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో రాంకో సిమెంటు యాజమాన్యం వారు రైతులకు భూములు కొనుగోలుచేశారు. 2014 నుంచి 2019 వరకు తాను బనగానపల్లె ఎమ్మెల్యేగా బీసీ జనార్ధన్‌రెడ్డి రాంకో సిమెంటు పరిశ్రమలో భూములు కోల్పోయిన రైతులకు ముందు ఏ రేటుకు భూములు అమ్మారో రెండోసారి అంతే డబ్బులు రాంకో సిమెంటు యజమాన్యంతో ఇప్పించిన ఘనత మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిది కాదా అని ఆయన అన్నారు. బీసీ బంధువులని చెప్పుకునే వ్యక్తి రాంకో పరిశ్రమకు డి పట్టా భూములు అమ్ముకొని సొమ్ముచేసుకున్నారని కొన్ని పత్రికల్లో వచ్చిన వార్త తప్పుడు వార్త అని నిజాలు నిర్ధారణ చేయాలని సిపిఐ నాయకులకు సవాల్ విసిరారు. 23న రాంకో పరిశ్రమను ముట్టడిస్తామని సిపిఐ నాయకులుచేసిన ప్రకటన మేం ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని ఏదైనా మాట్లాడేటప్పుడు వారి వద్ద అధారాలతో నిరూపించాలని ఇలాంటి తప్పుడు ప్రకటనలు చేయవద్దని హితవు పలికారు. గత ప్రభుత్వంలో బడా నాయకులకే రాంకో కాంట్రాక్టులు వచ్చేవి మా ప్రభుత్వంలో మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి కార్యకర్తలకే పరిశ్రమలు ఇప్పించిన మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డికే దక్కిందన్నారు. టీడీపీ ప్రభుత్వంలోనే పరిశ్రమలు మండలానికి రావడం జరిగిందని అవగాహన లేకుండా మాట్లాడడం సరికాదన్నారు.ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు విఆర్ లక్ష్మిరెడ్డి, కొలిమిగుండ్ల సింగిల్‌విండో ప్రసిడెంట్ అంబటి వివేకానందరెడ్డి, మండల టీడీపీ ప్రచార కార ్యదర్శి శివరామిరెడ్డి, గొంగటి వుశేన్‌రెడ్డి, కామిని కృష్ణ రంగారెడ్డి, తోట శివారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

రాష్ట్రపతికి రైతుల సంతకాల సేకరణ ప్రతులను పంపిన ఏపీ రైతు సంఘం

బేతంచర్ల, మార్చి 7, ప్రభాతవార్తః అగ్రరాజ్యం ఆమెరికాతో భారత్ చేసుకున్న వాణిజ్య ఒప్పందంపై ప్రధానమంత్రి సంతకం చేయకుండా చూడాలని ఏపీ రైతు సంఘం మండల అధ్యక్షుడు చల్లా మద్దలేటి కార్యదర్శి రాంమోహన్ ఆధ్వరయంలో సేకరించి రైతుల సంతకాల సేకరణ ప్రతులను రాష్ట్రపతి ముర్ముకు శనివారం రిజిష్టర్ పోస్టాఫీసు ద్వారా పంపడడం జరిగింది. ఈఒప్పందం అమలులోకి వస్తే దేశంలోని 11కోట్ల మంది పాడిరైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ నష్టాలపాలవుతారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఒప్పందాన్నిరద్దుచేసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వారితో పాటు జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు, కృష్ణన్న తదితర రైతులు ఉన్నారు.

ఘనంగా ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ఆళ్లగడ్డ, మార్చి 7, ప్రభాతవార్తః అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 సందర్భంగా శనివారం ఆళ్లగడ్డ పరిధిలోని పడకండ్ల కెపిజి హైస్కూల్‌లో ఆదివారం సెలవు దినం కాబట్టి ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధి అపుస్మా ఆళ్లగడ్డ యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్య, వైద్య, క్రీడ, రాజకీయ, వైజ్ఞానిక, సైనిక, వ్యాపార, ఉద్యోగ, ఉపాధ్యాయ సమాజ సేవ రంగంలో మహిళలు రాణిస్తు పురోగాభివృద్ధి సాధిస్తున్నారన్నారు. బాలికలు మనోధైర్యం, ఆత్మవిశ్వాసం, లక్ష్యంగా జీవితంలో ముందుకు సాగాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయురాలు శుభ, హేబ్సిబా, భార్గవి, అశ్విని, ధరణి, శ్వేత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా లీగల్ అవేర్నెస్ కార్యక్రమం

బనగానపల్లె, మార్చి 7, ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించు కొని మహిళల హక్కులు, చట్టపరమైన రక్షణపై అవగాహన కల్పించేందుకు లీగల్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోని పొదుపు భవనంలో నిర్వహించిన సిడిపిఓ నాగ సుంకమ్మ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలకు చట్ట పరమైన హక్కులు, భద్రత, ఉచిత న్యాయ సహాయం వంటి అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి ప్రతిమ హాజరయ్యారు. ఈ సందర్భంగా బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి ప్రతిమ మాట్లాడుతూ సమాజంలో మహిళలకు సమాన హక్కులు కల్పించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. మహిళలు విద్య, ఉపాధి, ఆరోగ్యం వంటి రంగాల్లో అభివృద్ధి చెందితేనే సమాజం ముందుకు సాగుతుందని తెలిపారు. మహిళలు తమ హక్కుల గురించి అవగాహన కలిగి ఉండడం ద్వారా అన్యాయాలను ఎదుర్కొనే ధైర్యం పొందుతారని వివరించారు. మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని తమపై తాము గౌరవం పెంపొందించు

కోవాలని ప్రతి మహిళ ఆత్మవిశ్వాసంతో ఉండి తాను చేసే పనిని ఇష్టపడి చేయాలని నెగిటివ్ ఆలోచనలకు దూరంగా ఉండాలని సూచించారు అంతర్జాతీయ మహిళాదినోత్సవం ప్రతిసంవత్సరం మార్చి 8న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారని, మహిళల సాధికారత, సమానత్వం, గౌరవాన్ని ప్రోత్సహించడమే ఈ దినోత్సవం ప్రధాన లక్ష్యమని తెలిపారు. కెవికె సైంటిస్ట్ లక్ష్మీ ప్రియ మాట్లాడుతూ ఇల్లాలే ఇంటికి జ్యోతి మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, కుటుంబాన్ని నిలబెట్టే శక్తి మహిళేనని పేర్కొన్నారు. ఎస్సై కల్పన మాట్లాడుతూ లీగల్ అవేర్నెస్ కార్యక్రమాల ద్వారా మహిళలకు గృహ హింస నిరోధక చట్టం, ఆస్తి హక్కులు, పని ప్రదేశాలలో మహిళల రక్షణ చట్టాలు వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. మహిళలు ఎలాంటి సమస్యలు ఎదురైనా భయపడకుండా పోలీసులకు లేదా కోర్టుకు ఫిర్యాదు చేసి న్యాయం పొందవచ్చని వివరించారు. న్యాయవాదులు మండ్ల రఘురామిరెడ్డి టి ఆజామ్ హుస్సేన్ ముదాసీద్ అఖిల్ లు మాట్లాడుతూ మహిళలకు ఉచిత న్యాయ సహాయం అందించే విధంగా ప్రభుత్వం పలు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లా న్యాయ సేవా సంస్థల ద్వారా మహిళలకు ఉచితంగా న్యాయ సహాయం అందించబడుతుందని, అవసరమైతే లాయర్ల సహాయంతో కోర్టు ద్వారా న్యాయం పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు మహిళల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాల గురించి కూడా వివరించారు. మహిళలు తమ హక్కులను తెలుసుకుని సమాజంలో గౌరవంగా జీవించాలని సూచించారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలను నివారించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, మహిళలకు గౌరవం ఇవ్వడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి కుటుంబం, సమాజం, దేశ అభివృద్ధికి తోడ్పడాలని వారు సూచించారు. అనంతరం బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి ప్రతిమ కెవికె సైంటిస్ట్ లక్ష్మీ ప్రియ ఎస్సై కల్పన లకు సన్మానించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు లక్ష్మీ శైలజ చిట్టెమ్మ పద్మావతి శివమ్మ అంగనవాడి టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ రథం ద్వారా గ్రామాల ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ

ఆత్మకూరు, మార్చి 7, ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ రథాలను ఏర్పాటుచేసి గ్రామీణ ప్రాంత ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని ఆత్మకూరు మండల టిడిపి సీనియర్ నాయకులు శివ ప్రసాద్ రెడ్డి వెంకటాపురం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు ఈశ్వర్ రెడ్డిలు అన్నారు శనివారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో స్వచ్ఛ రథం సేవా కార్యక్రమాలను ఆత్మకూరు మండల ఎంపీపీ నల్ల కాలువ తిరుపాలమ్మ ఎంపీడీవో నాగేంద్రుడు డిప్యూటీ ఎంపీడీవో బాలు నాయక్ ఏవో సయ్యద్ ఉమ్మర్ భాష లు ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో అధికారులు మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు స్వచ్ఛ రథం ద్వారా నిత్యవసర సరుకులు వివిధ రకాల కూరగాయలను అందించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందని అన్నారు గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వసతులు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి గ్రామీణ ప్రాంత ప్రజల తరఫున అధికారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. టిడిపి పార్టీ సిద్దపల్లె మాజీ గ్రామ సర్పంచ్ గంగాధర్ రెడ్డి వెంకటాపురం పంచాయతీ డెవలప్మెంట్ అధికారి ప్రభాకర్ ఐటీడీఏ ఏపీవో నాగార్జున బందెల నాగన్న అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సి-క్యాంప్ రైతు బజార్‌లో ఆహార భద్రత, తూనికలపై అవగాహన సదస్సు

కర్నూలు అర్బన్, మార్చి 7, ప్రభాతవార్త : కర్నూలు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కర్నూలు సి-క్యాంప్ రైతు బజార్‌లో ఫుడ్ సేఫ్టీ మరియు లీగల్ మెట్రాలజీ విభాగాలు సంయుక్తంగా అవగాహన కార్యక్రమం నిర్వహించాయి. ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ రాజగోపాల్ రావు మాట్లాడుతూ ప్రజలకు కల్తీ ఆహార పదార్థాలపై అవగాహన కల్పించేందుకు వివిధ వస్తువులను ప్రదర్శించామని తెలిపారు. రంగు కలిపిన బఠానీలు గుర్తించి సీజ్ చేసినట్లు చెప్పారు. సహజమైన చెర్రీస్ మరియు రంగు కలిపిన చెర్రీస్ మధ్య తేడాలను వివరించారు. డ్రై ఫ్రూట్ హౌస్‌ల నుంచి నమూనాలను సేకరించి పరీక్షకు పంపామని, అవి అసురక్షితమని తేలితే కోర్టులో కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. హైడ్రోస్ కలిపిన బెల్లం ఆరోగ్యానికి హానికరమని, కాల్షియం కార్బైడ్‌తో మగ్గబెట్టిన మామిడి పండ్లను కొనవద్దని సూచించారు. లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ శ్రీరాముడు మాట్లాడుతూ తూనికలు, కొలతలలో ప్రామాణికతపై ప్రజలకు అవగాహన కల్పించామని తెలిపారు. ప్యాకేజ్డ్ వస్తువులపై తయారీదారు వివరాలు, కస్టమర్ కేర్ నంబర్, ఎమ్మార్పీ, ప్యాకింగ్ తేదీ వంటి వివరాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. రైతు బజార్లలో తూకాల్లో తేడాలు ఉన్నందుకు ఒకరికి వేయి రూపాయల చలానా విధించినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా తూకాలలో తేడాలు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. బంగారు దుకాణాల్లో కొనుగోలు సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, పెట్రోల్ బంకుల్లో డిస్ప్లే జీరోలో ఉందో లేదో చూసుకోవాలని వినియోగదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు బజార్ స్టేట్ అధికారి కళ్యాణి, హార్టికల్చర్ కన్సల్టెంట్ శివకుమార్ మరియు అధికారులు పాల్గొన్నారు.

విశ్వవిద్యాలయాల్లో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి



కర్నూలు అర్బన్, మార్చి 7, ప్రభాతవార్త : రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని కోరుతూ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి ను కలిసి కర్నూలు టి.ఎస్.ఎఫ్ నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టి.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా విశ్వవిద్యాలయాల్లో పోస్టులు భర్తీ చేయకపోవడంతో ఉన్నత విద్య అభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగడం లేదని తెలిపారు. ముఖ్యంగా వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలోని విశ్వవిద్యాలయాల్లో టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులను భర్తీ చేసి విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు.

పన్ను బకాయిల వసూళ్లపై అధికారుల దృష్టి

బనగానపల్లె, మార్చి 7, ప్రభాతవార్త : పట్టణంలోని ఇంటి పన్ను, కుళాయి (నీటి) పన్ను మొండి బకాయిల వసూళ్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. మండల అభివృద్ధి అధికారి నాగరాజు, ఉప మండల అభివృద్ధి అధికారి బాల ఆంజనేయులు, గ్రామ పంచాయతీ ఈవో బొమ్మిరెడ్డి సతీష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పన్ను బకాయిలు ఉన్న ఇళ్లకు వెళ్లి వసూళ్ల ప్రక్రియ చేపట్టారు. బకాయిలు ఉన్న గృహ యజమానులు వెంటనే పన్నులు చెల్లించాలని సూచించారు. పన్నులు చెల్లించకుండా నిర్లక్ష్యం చేసిన వారిపై అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తుండడం గర్వకారణం



ఆదోనిలీగల్, మార్చి 07, ప్రభాతవార్త; నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తుండడం గర్వకారణమని పూర్వ విద్యార్థి భాగ్యమ్మ, కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, డాక్టర్ మాధవి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, కళాశాల మహిళా సాధికారత వారి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురుషులకు ధీటుగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. విమానయానం, అంతరిక్షంలో సైతం మహిళలు విహరిస్తున్నారన్నారు. మహిళల సేవలు మరువలేనివన్నారు. ఓ వైపు కుటుంబ బాధ్యతలు, మరోవైపు వృత్తి బాధ్యతలను చక్కగా నిర్వర్తిస్తూ మహిళలు ముందుకు సాగడం అభినందించాల్సిన విషయమన్నారు. మహిళల విశిష్టత, మహిళా స్వేచ్ఛ, సాధికారత, భద్రత వంటి అంశాలను విద్యార్థినులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు ఆలూరు కళాశాల అధ్యాపకులు డాక్టర్ మాధవి, ఇరిగేషన్ శాఖ అధికారి ఉషారాణి, కళాశాల వైస్ చైర్‌పర్సన్ డా.విజయలక్ష్మి, కరస్పాండెంట్ దైవదీనంరెడ్డి, కళాశాల మహిళా సాధికారత విభాగం నుంచి నళిని, ఇందిరా, ఉమాదేవి, ఈరమ్మ, సంతోషి, చిత్ర, కీర్తి, హరిత, మంజుల, జ్యోతి, విద్యార్థినులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రాలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలి

గోనెగండ్ల, మార్చి7, ప్రభాతవార్త : మడలంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు వేసవిలో తాగునీటి సమస్య లేకుండా ఆయా పంచాయతీ సిబ్బంది చూడాలని ఎంపీడీవో మణిమంజరి కోరారు. శనివారం వారు ఎంపీడీవో సమావేశ భవనం నందు మాట్లాడుతూ గ్రామంలో వీదిదీపాలు, పారిశుద్ధ్య సమస్యలు లేకుండా చూడాలన్నారు. మార్చి 15నాటికి గ్రామాల్లో వందశాతం పను ్నలు వసూళ్ల చేయాలని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఇప్పటికి వరకు ఎంత శాతం పన్నులు వసూళ్ల అయ్యాయని రికార్డులను పరిశీలించారు. మండలంలోని 28 గ్రామాలలో 17,624 గృహాలు ఉన్నాయని అందులో 10,212 గృహాలకు పన్నులు చెల్లించారని మిగతా 7412 గృహాలకు పన్నులు చెల్లించాల్సి ఉందన్నారు. అలాగే 2,744 కొళాయిలు ఉన్నాయని అందులో 1007 కొళాయిలకు పన్ను చెల్లించారన్నారు. 169దుఖానాలకు గాను 37 దుఖానాలకు పన్నులు చెల్లించినట్లు తెలిపారు. నీటి పన్నును కట్టపోతే కొళాయిని సీజ్ చేసా ్తమని హెచ్చరించారు. పన్ను ఆన్‌లైన్‌లో చెల్లింపు చేయాలని కోరారు. గ్రామంలో ఇంటి, కొళాయి, దుఖానాల పన్నులు ఎలా వసూళ్ల అవుతున్నాయని కార్యదర్శి సతీష్ ను అడిగి తెలుసుకున్నారు. వేసవి సమీపిస్తుండటంతో గ్రామాలలో తాగునీటి సమస్య రాకుండా ముందుస్తు చర్యలు తీసుకోవాలని శుభ్రమైన నీటిని కోళాయిలకు విడుదల చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో స్వయంగా ఆదాయవనరులను పెంచుకొని గ్రామాభివృద్ధికి తోడ్పదేవిధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు ఇప్పటికే అవగాహన సదస్సులు నిర్వహించి శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఆనంతశయన, మేజర్ సర్పంచ్ హైమావతి, శానిటరీ ఇన్స్పెక్టర్ మలాంగ్, సుభాన్, అనిల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ గోరంట్ల లక్ష్మీమాధవుల కళ్యాణోత్సవ వేడుకలు

- భారీగా తరలొచ్చిన భక్తులు - 10న స్వామి వార్ల రథోత్సవ వేడుకలు

కోడుమూరు, మార్చి 7, ప్రభాతవార్త : కోడుమూరు మండలం గోరంట్ల గ్రామంలో వెలసిన శ్రీ గోరంట్ల లక్ష్మీమాధవుల కళ్యాణోత్సవ వేడుకలు శనివారం తెల్లవారు జామున వైభవంగా జరిగాయి. ఈ వేడుకలను తిలకించేందుకు జిల్లాలోని ఆయా గ్రామాల నుంచి మాధవుల కళ్యాణోత్సవ వేడుకలను తిలకించేందుకు భారీగా భక్తులు తరలొచ్చారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా స్వామి వార్ల కళ్యాణోత్సవాలను వేద మంత్రోత్సరణల మధ్య ఘనంగా జరిగాయి. స్వామి వార్ల బ్రహోత్సవాల సందర్భంగా నిర్వహించిన స్వామి వార్ల కళ్యాణోత్సవాలల్లో భాగంగా ప్రభోత్సవ వేడుకలు కూడా భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగాయి.

ఘనంగా ప్రారంభమైన గోరంట్ల మాధవుల బ్రహోత్సవ వేడుకలు : ఈ నెల 2వ తేది నుంచి శ్రీ గోరంట్ల మాధవుల బ్రహోత్సవ వేడుకలను ఆలయ దేవదాయ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైయ్యాయి. ఈ ఉత్సవాల భాగంగా ముందుగా ప్రారంభమైన అంకురార్పణం, రక్షా బంధనతో ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. అదే విధంగా 3వ తేదిన ధ్వజారోహణం, రాత్రి భేరి పూజా సంహోత్సవం, 4న శేషోత్సవం (బండిసేవ), 5వ తేదిన హనుమంతోత్సవం, 6వ తేదిన రాత్రి గరుడోత్సవం, తెల్లవారితే శ్రీవారి కళ్యాణోత్సవ కార్యక్రమాలు జరిగాయి. అదే విధంగా8వ తేదిన శిబికోత్సవం, 9న రథారోహనం, 10న శ్రీ లక్ష్మీమాధవుల రథోత్సవ వేడుకలు జరుగనున్నాయి. అలాగే 11వ తేదిన పారువేట, అశ్వవాహనం, 12న హంస వాహనం, చక్రవాహనం, వసంతోత్సవం రాత్రికి కంకణ విసర్జనంతో స్వామి వార్ల బ్రహోత్సవ కార్యక్రమాలు ముగియనున్నాయి. ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా స్వామి వారి బ్రహోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ దేవాదాయ శాఖ అధికారులు సన్నాహాలు ముమ్మరం చేస్తున్నారు.

పొంచి వున్న ప్రమాదము

:చోద్యము చూస్తున్న అర్‌అండ్‌బి అధికారులు

కోవెలకుంట్ల, మార్చి 7, ప్రభాతవార్త : నిత్యము రద్దీగా వాహనాలు, మనుషులు తిరిగే పాలేరు వాగుపై ఉన్న లోలెవెల్ వంతెన మీద బారీ గండి పడటముతో ప్రమాదము పొంచి ఉంది, ఇటీవల నంద్యాల జమ్ములమడుగు డబుల్‌లైను రోడ్డు హైవే లైనుగా మార్చుతున్నారు. దీనితో అ రోడ్డు దుస్థితి కడు దయనీయంగా ఉంది దీనితో కోవెలకుంట్ల, సంజామల మండలాలకు చెందిన వాహనాలన్నీ వెలగటూరు, బీజినవేములు మీదుగా వెళ్లుతున్నాయి. అయితే ఈరోడ్డు కూడా చాలా అద్వానముగా ఉండటముతో ఇటీవల రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడులు మౌళిక వసతుల శాక మంత్రి దాదాపు 3 కోట్ల వ్యయంతో ఈ రోడ్డును మరమ్మత్తు చేయించారు. దీనితో ఈ రూటు బాగుందని ప్రతి వెకిల్ ఈరూటు మీదుగా వెల్లుతున్నాయి, అయితే పెద్దకొప్పెర్ల, చిన్నకొప్పెర్ల మధ్యన ఉన్న వాగుపై నిర్మించిన లోలెవెల్ వంతెనపై బారీ గండి పడింది. దీనితో అటుగా వెళ్ల వాహనాలకు ప్రమాదము పొంచి ఉంది. పొరపాటుతో గ్రహపాటునో అదపు తప్పి గుంతలో పడితే పెనుప్రమాదము జరిగే అవకాశము ఉందని అయా గ్రామాల ప్రజలు అంటున్నారు. దీనిపై అర్‌అండ్‌బి అధికారులు స్పందించి గండిని పూడ్చి జరుగ బోవు ప్రమదమును నివారించాలని కోరుతున్నారు.

ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

పగిడ్యాల, మార్చి 7, ప్రభాతవార్త : తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు వేంకటరెడ్డి ఆధ్వర్యంలో పగిడ్యాల మండలం పాత ముచ్చుమర్రిలోని శాంభవి సహిత సంగమేశ్వర స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా నిర్వహించిన ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు శనివారం ముగిసాయి. ధార్మిక కార్యక్రమాలు ముగింపు సందర్భంగా గోపుపూజ ,కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. వేంకటరెడ్డి మాట్లాడుతూ ధర్మాని ్న ఆచరించడమంటే దైవాన్ని ఆశ్రయించినట్లేననీ, ధర్మము, దైవము వేరుకాదన్నారు. భగవద్గీత ప్రచారకులు వి.నాగేశ్వరెడ్డి, చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కాటం వెంకట్రామిరెడ్డి, కాటం సుదర్శనమ్మ, భజన మండలి తోపాటు గ్రామతస్తులు పాల్గొన్నారు.

వెలగని వీధి దీపాలు.. అంధకారంలో కొత్తపల్లి..

మద్దికెర, మార్చి 07, ప్రభాతవార్త; మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గత నాలుగు నెలల నుంచి వీధి దీపాలు వెలగడం లేదని శనివారం ఎస్సీ కాలనీవాసులు వాపోయారు. మద్దికెర-గుత్తి ప్రధాన రహదారి అయినప్పటికీ పట్టించుకునే వారు కరువయ్యారని, అధికారులకు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నప్పటికీ మా విన్నపాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. చీకట్లో రోడ్డు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు పట్టించుకుని వీధి దీపాలు వెలిగేలా చూడాలని వారు కోరుతున్నారు.

జనసేన ఉద్యమి సభ్యత్వం నమోదు చేయించుకోండి

- జనసేన పార్టీ మాజీ మండల నాయకుడు గద్దల రాజు

మద్దికెర, మార్చి 07, ప్రభాతవార్త; మద్దికెర మండలంలో జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వాల చివరి తేదీ ఈనెల 10వ తేదీతో ముగుస్తుందని జనసేన పార్టీ మాజీ మండల నాయకులు గద్దల రాజు పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ మీ కుటుంబానికి భరోసా కల్పించేలా ప్రతి ఉద్యమికి రూ.5 లక్షల ప్రమాద జీవిత బీమా వస్తుందన్నారు. ఇప్పటికే సభ్యత్వం కలిగిన వారు పునరుద్ధరణ చేసుకోవాలని, అలాగే నూతనంగా కావాలి అనే వారు 9030155342 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

విజయాలను సాధించిన మహిళా మూర్తులను స్మరించుకోవడమే మహిళా దినోత్సవం

నందికొట్కూరు, మార్చి 7, ప్రభాతవార్త: మహిళా హక్కుల కోసం, సమానత్వం మరియు విముక్తి కోసం అనేక ఉద్యమాలు చేసిన మహిళామూర్తులను స్మరించుకుంటు అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నామని నందికొట్కూరు సీనియర సివిల్ జడ్జి ఏ.శోబారాణి, జూనియర్ సివిల్ జడ్జి దివ్య తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురష్కారించుకొని స్తానిక కోర్టు ఆవరణంలో శనివారం మండల న్యాయసేవా సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో జడ్జిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ముందుగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. లింగ సమానత్వం మహిళలపై హింస మరియు ధుర్వినియోగం వంటి సమస్యలపై ఎంతో మంది పోరాటం చేశారన్నారు. ఇప్పటికే మహిళల్లో ఎంతో అభివృద్ది చైతన్యం కలిగి ఉన్నారని, మహిళా దినోత్సవం జరుపుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. మహిళా సాధికారతే లక్ష్యంగాచేసిన ఎందరో మహిలలకు కృతజ్ఞతలు అన్నారు. లోక్ అధాలత్ నామినేటెడ్ మెంబరు డి.శోభారాణి, ఐసిడియస్ సిబ్బంది, సన్మార్గ్ సేవా సంస్థ ప్రతినిధులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలకు 12 నుండి దరఖాస్తుల ఆహ్వానం

పత్తికొండ, మార్చి 7, ప్రభాతవార్త: ఈ నెల 12 నుండి కస్తూర్బా పాఠశాలలో చేరేందుకు అన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ షబీనా తెలిపారు. శనివారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతు 2026-27 సంవత్సరం అడ్మిషన్లకు అన్‌లైన్లో చేసుకోవచ్చునని, పేద మధ్య తరగతి విద్యార్తులు బాలికలు మాత్రమే 5వ తరగతి నుండి ఇంటర్మీడియెట్ వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని ఆమె తెలిపారు.

ఉపాది నిదులు పక్కదారి పట్టిస్తున్న అధికారులు

పత్తికొండ, మార్చి 7, ప్రభాతవార్త: ఉపాది పనులు కల్పించకుండా ఉపాది నిదులను అధికారులు పక్కదారి పట్టిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఏఐటియుసి తాలుకా అద్యక్షుడు నెట్టేకంఠయ్య తెలిపారు. శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు ఉపాది పనులు కల్పించకుండా వివిధ రకాల పనులను కల్పిస్తామని 20 పనులను వేరే డిపార్ట్‌మెంట్లలో కలిపి కన్వర్షన్ చేయడం వల్ల ఉపాది కూలీలు పనిచేసినట్లు ఇతర డిపార్ట్‌మెంట్‌లకు వర్కులు అయిపోయే వరకు కూలీలకు పనులు కల్పించమని అధికారులు కూలీల పట్ల నిర్లక్ష్యంగా వ్యహారిస్తున్నారన్నారు. వలసలు నివారణ అరికట్టక పోవడం సుధీర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారు. జాతీయ గ్రామీణ ఉపాది నిదులను పక్కదారి పట్టించేందుకు అధికారులు కుట్రలు చేస్తున్నారని ఆయన వివర్శించారు. దీనిపై సంభందిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఉపాది కూలీలతో కలిసి ఆంధోళనలు చేపడుతామని ఆయన తెలిపారు.

గడపగడపకు సిపిఐ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

ఆలూరు, మార్చి 7, ప్రభాతవార్త: త్వరలో సిపిఐ చేపట్టే గడపగడపకు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పిలుపు నిచ్చారు. శనివారం స్తానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారాని కోసం పోరాటాలు నిర్వహించేందుకు సిపిఐ గడపగడపకు కార్యక్రమం చేపడుతుందన్నారు. పేదలు, కార్మికులు, కష్టజీవుల సమస్యల పరిష్కారినికి ఎప్పటికప్పుడు పోరాటాలు చేస్తుందన్నారు. ప్రజా పోరాటాలకు ఆర్థికంగా తోడ్పాటు అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ గడపగడపకు కార్యక్రమకు వెల్లి విరాళాలు సేకరించాలని రాష్ట్ర సమగ్ర అభివృద్దికి కోసం విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ, కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు, అలాగే ఆలూరు ప్రాంతంలో వేదావతి ప్రాజెక్టు, నగరడోన రిజర్వాయర్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పి.రామాంజనేయులు, వడ్డే రంగన్న, రైతు సంఘం నాయకులు చావల గోపాలు తదితరులు పాల్గొన్నారు.

తిరుపాడుకు స్వచ్ఛ రథం వాహనం

- తడి-పొడి చెత్తను సేకరణ - ప్రజలకు నిత్యావసర వస్తువులు పంపిణీ

గడివేముల, మార్చి 07, ప్రభాతవార్త; కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ రథం కార్యక్రమం ద్వారా గ్రామాల్లోని పొడి చెత్తను (ప్లాస్టిక్, ఇనుము, కాగితం) సేకరించి, దానికి బదులుగా నిత్యావసర వస్తువులను అందించే ఒక వినూత్న వ్యర్థాల నుంచి సంపద విధానం చేపట్టింది. ఈ సందర్భంగా శనివారం మండలంలోని తిరుపాడు గ్రామానికి స్వచ్ఛ రథం వాహనం వచ్చింది. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాల్లో పరిశుభ్రతను పెంపొందించడం, ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మార్చడం ప్రధాన లక్ష్యాలని వారు తెలిపారు. ప్రజలు ఇంటి వద్ద ఉన్న పొడి చెత్తను ఇచ్చి నిత్యావసరాలు పొందుతారని, ప్రతి మండలానికి ఒక రథం, ప్రతి మండలానికి ఒక ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేసిందన్నారు. వారానికి ఒకసారి గ్రామాలను సందర్శిస్తాయని చెప్పారు. ప్రజలు తడి, పొడి చెత్తను ఈ వాహనంలో వేయాలని సూచించారు.

స్వచ్ఛరథం ద్వారా పొడిచెత్తకు నిత్యావసర వస్తువులు

ఆళ్లగడ్డ, మార్చి 7, ప్రభాతవార్త: గ్రామంలో కుటుంబాలు ఎక్కడపడితే అక్కడ పారవేయకుండా ఒకస్థలంలో నిల్వ ఉంచుకొని నెలకు ఒకమారు గ్రామానికి వచ్చే స్వచ్ఛరథం వాహనంలో వేస్తే వారికి నిత్యావసర వస్తువులు అందిస్తారని ఆళ్లగడ్డ మండల కన్వీనర్ హరికుమార్‌రెడ్డి, ఎంపీడీవో నూర్జహాన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛరథంను శనివారం కోటకందుకూరు గ్రామ పంచాయితీలో ఆళ్లగడ్డ మండల కన్వీనర్ హరికుమార్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరు వ్యక్తిగత పరిసరాల శుభ్రతపై అవగాహన కలిగిఉండాలన్నారు. మన ఇళ్ళల్లో తడిచెత్త పొడి చెత్తలను వేరుచేసి పంచాయితీ కార్యాలయం నుండి మీకు అందించిన రెండు టబ్బుల్లో విడి విడిగా వేసుకోవాలన్నారు. పొడిచెత్తకు బదులుగా ఇళ్ళలోకి ఉపయోగపడే సరుకులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని మన ఇంటి శుభ్రతతో పాటు పరిసరాలను కూడ శుభ్రంగా ఉంచుకోవచ్చని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకటసుబ్బయ్య, భాష, డిప్యూటి ఎంపీడీవో సరళ, సచివాలయ సిబ్బంది, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

మహానందిలో జడ్జి దంపతులు పూజలు

మహానంది, మార్చి 7, ప్రభాతవార్త: మహానంది పుణ్యక్షేత్రంలో చెన్నైకోర్టు జడ్జి శ్రీదేవి దంపతులు శనివారం పూజలు నిర్వహించారు. స్వామివార్ల దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ సూపరింటెండెంట్ శశిధర్‌రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అనవాయితీ ప్రకారం వేదపండితుల వేదాశీర్వచనం మధ్య స్వామివారి కండువాతో సన్మానించి ప్రసాదాలను అందజేశారు. వీరి వెంట ఆర్ఐ సుబ్బారావు, విఆర్వో చలమయ్య తదితరులు పల్గొన్నారు.

04 page 8_04 page 8.qxd 07-03-2026 PM 11:05 Page 1

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

- అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ఆహ్వానం
- నియోజకవర్గం సమస్యల నివేదిక

నందికొట్కూరు,మార్చి 7,ప్రభాతవార్త :

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను నందికొట్కూరు నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య అసెంబ్లీ చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి కొణిదేల గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు అలాగే నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను వివరించారు. కొణిదేల అభివృద్ధికి డిప్యూటి సి.ఎం. సొంత నిధులతో మంజేరు చేసిన రూ.50 లక్షలతో 90 వేల లీటర్ల సామర్థ్యం ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణం పూర్తి అయిందని, పల్లె పండుగ 1.0లో రూ.20 లక్షలతో మూడు అంతర్గత రోడ్లు, 2.0లో రూ.45 లక్షలతో చేపట్టిన ఏడు సీసీ రోడ్ల పనులు పురోగతిలో ఉన్నాయని అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి రావాలని డిప్యూటి సి.ఎం.ను ఎమ్మెల్యే ఆహ్వానించారు. అలాగే కొణిదేల జిల్లా పరిషత్ స్కూల్ నుంచి పగిడ్యాల మండల పరిదిలోని లక్ష్మాపురం వరకు 5.కి.మీ. మేర బీటి

రోడ్డు నిర్మాణానికి రూ.4 కోట్లు, పంచాయితీరాజ్ నిధుల నుంచి గ్రామం వరకు రోడ్డు పునరుద్దరణకు రూ.45 లక్షలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. పంచాయితీ రాజ్‌కు సంభందించిన నందికొట్కూరు నియోజకవర్గ పరిదిలోని గ్రామాలలో చాల రోడ్ల అభివృద్ధికి నోచుకోలేక నిర్లక్ష్యానికి గురయయ్యాని, కనీస రోడ్ల మరమ్మత్తుల పనులకు కూడా గత ప్రభుత్వం చేపట్టక పోవడంతో అనేక గ్రామాలలో రోడ్లు విపరీతంగా దెబ్బతిన్నాయని, పంచాయితీరాజ్‌శాఖ తరపున రోడ్ల మరమ్మత్తులకు నిదులు మంజూరు చేయాలని కోరారు. అలాగే కొత్తపల్లి మండలం శివపురం గ్రామ సమీపంలోని నల్లమల ఫారెస్టు పరిదిలో వెలసిన శ్రీకొలనుబారతి సరస్వతి అమ్మవారి గుడికి వెళ్లటకు బీటీ రోడ్డుకు మరియు విద్యుత్ సౌకర్యానికి మరియు జూపాడు బంగ్లా మండలం పారుమంచాల గ్రామం నుంచి మిడుతూరు మండలం బరక సంజీవరాయస్వామి వరకు గతంలో అనుమతి ఇఛ్చిన బీటి రోడ్డుబకు ఫారెస్టు అధికారులు ఆటంకం కలిగిస్తున్నారని మానవత దృక్పథంతో నియోజకవర్గంలో ఉన్న గుళ్ళకు రహోదారులను నిర్మించుటకు సహాకరించాలని డిప్యూటి సి.ఎం.కు ఎమ్మెల్యే నివేదిక అందజేశారు. దీనిపై డిప్యూటి సి.ఎం. సానుకూలంగా స్పందించడంతో ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు.

నేర నియంత్రణకు ఈకార్డన్ అండ్ సెర్చ్ : ఏఎస్పీ ఎం జావలి

నంద్యాల, మార్చి 7, ప్రభాతవార్త ప్రతినిధిః

నేర నియంత్రణకు ఈకార్డన్ అండ్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు ఏఎస్పీ ఎం జావలి తెలిపారు. డీజీపీ హరిష్‌కుమార్ గుప్తా అదేశాల మేరకు ఈగల్ ఛీప్ అకె రవికృష్ణ, ఐజీపీ పర్యవేక్షణలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఉత్తర్వుల మేరకు నంద్యాల ఏ ఎస్పీ ఎ ం జావలి ఆధ్వర్యంలో జిల్లాలో మాధకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం ఆపరేషన్ వజ్రప్రహార్‌లో భాగంగా నంద్యాల రైల్వేస్టేషన్, గూడ్‌షెడ్, బొగ్గులైన తదితర ప్రాంతాల్లో సుమారు 40 మంది పోలీస్ సిబ్బందితో శనివారం కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ విస్తృతంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏఎస్పీ ఎం జావలి మాట్లాడుతూ నేరగాళ్ళ కదలికలను కనిపెట్టెందుకు ఈ అపరేషన్‌లో అధునాతన డ్రోన్ కెమెరాలను ఉపయోగించారు. ఖాళీ భవనాలు నిర్మాణుష ప్రదేశాలను డ్రోన్ల ద్వారా క్షుణ్ణంగా విడియో రికార్డింగ్ చేస్తు తనిఖీలు

చేపట్టారు. రౌడీ షీటర్లు మరియు సస్పెక్ట్ షీట్లు ఉన్న వ్యక్తులను స్పాట్‌లో పిలిపించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వారికి సత్‌ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాధకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నం.1972కు సమాచారం అందించాలన్నారు. మాధకద్రవ్యాల వ్యాప్తిని పూర్తిగా అరికట్టె దిశగా ఆపరేషన్ వజ్రప్రహార్ కింద ఇలాంటి ప్రత్యేక చర్యలు నిరంతరం కొనసాగుతాయని ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈకార్యక్రమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు వేణుగోపాల్, అస్రార్ బాష, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జీవిత నావకు.. చుక్కాని.. స్త్రీ..!

కోసిగి, మార్చి 7, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని బిఎన్.నాగవేణి అనే మహిళ స్త్రీ గురించి తనదైన శైలిలో చెప్పారు..

స్త్రీ.. సృష్టికి మూలం
స్త్రీ..ప్రేమకు ప్రతి రూపం
స్త్రీ..మమతల జలపాతం స్త్రీ..దేవతల స్వరూపం స్త్రీ..ఇలలోని దైవం స్త్రీ..
హారతులు అందుకునేది స్త్రీ..కుటుంబ రక్షణ స్త్రీ.. అనురాగానికి మారుపేరు స్త్రీ..దేశ మాతృమూర్తి స్త్రీ..
సహనానికి సమయస్ఫూర్తి స్త్రీ..
భూదేవిగా పిలవబడేది స్త్రీ..
భరతమాతగా ప్రజ్వరిల్లింది స్త్రీ.. నావకు చుక్కాని లాంటింది స్త్రీ..
తల్లిగా, చెల్లిగా, అక్కగా చెలిగా పిలువబడేది స్త్రీ..పసికూనను నవమాసాలు గర్భంలో మోసేది స్త్రీ..మమతల మాలలు అల్లేది స్త్రీ..మానవతకు మంచిపల్లకి స్త్రీ..కవుల కలాలకు కవితగా స్ఫూర్తి రగిలించేది స్త్రీ..ధరణిలో మగువ, మహిళా, మాలిని, రమణి, నాతి, నారి, ఇంతి, చంచల, అతివ, అబల, ముగ్ధ, జవ్వని, కోనంగి, తరుణి, తరంగిణి, కాంత, వనిత, ముదితగా రచనల్లో జాలువారే సౌందర్య సరస్వతియే స్త్రీ..ఇన్ని పాత్రలు పోషిస్తున్న స్త్రీ ఎక్కడ గౌరవించబడుతుందో అక్కడ దైవత్వం ఉంటుంది..

మెడికవర్ ఆసుపత్రిలో మహిళా దినోత్సవ వేడుకలు

కర్నూలు: హాస్పిటల్ మార్చి7 ప్రభాతవార్త

ఈరోజు మహిళా దినోత్సవ పురస్కరించుకొని కర్నూల్ మెడికల్ హాస్పిటల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కర్నూలులోని మెడికవర్ ఆసుపత్రిలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలీసు అధికారి ఎం. దీపికా పాటిల్ హాజరై మహిళల సాధికారత, ఆరోగ్య పరిరక్షణపై మాట్లాడారు. ఈ సందర్భంగా వైద్యులు పార్వతి, సరయు రెడ్డి, రఘు నందిని, రేష్మా మహిళల ఆరోగ్యం, జీవన విధానం గురించి అవగాహన కల్పించారు. మహిళా సిబ్బందికి మెహందీ, జుట్టు అలంకరణ పోటీలు, నృత్యాలు, ర్యాంప్ వాక్ కార్యక్రమాలు నిర్వహించారు. ఆసుపత్రి యూనిట్ అధిపతి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.

మహిళా సాధికారతకు పెద్దపీట వేద్దాం

కర్నూలు, హాస్పిటల్ మార్చి7 ప్రభాతవార్త :

మహిళా సాధికారతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కర్నూలు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శమంతకమణి అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కర్నూలు అవుట్‌డోర్ స్టేడియంలో జిల్లా యోగా సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి మహిళల యోగ పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నతనం నుంచే బాలికలను యోగ సాధన వైపు ప్రోత్సహిస్తే వారు ఒత్తిడిని అధిగమించి తమకు నచ్చిన రంగాల్లో రాణిస్తారని తెలిపారు. జిల్లాకు చెందిన అనేక మంది బాలికలు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ చూపుతున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మహిళా యోగా శిక్షకులను సత్కరించగా సుమారు 170 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు అభివృద్ధి చెందాలి

- ఆదోని సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞ నారాయణ

ఆదోనిలీగల్, మార్చి 07, ప్రభాతవార్త;

గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు అభివృద్ధి చెందాలని ఆదోని సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞ నారాయణ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని చాగి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నేటి పోటీ ప్రపంచంలో గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు తమ ఆడపిల్లలను బాగా చదివించి వారిని వృద్ధిలో తీసుకు రావాలన్నారు. అలాగే మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది లోకేష్‌కుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాలలో పురుషులకన్నా ముందుండాలి

పగిడ్యాల, మార్చి 7,ప్రభాతవార్త :

మహిళలు అన్నిరంగాలలో పురుషులకన్నా ముందుండాలనీ ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ, ప్రాతకోట జెడ్పీ పాఠశాల, ముచ్చుమర్రి జెడ్పీపాఠశాలల హెచ్ఎంలు సువర్ణమ్మ, నాగమ్మ, ఏటీఎం చంద్రకళ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురష్కరించుకుని శనివారం ముందుగా స్థానిక జెడ్పీపాఠశాల క్రీడామైదానంలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయినీలకు త్రోబాల్, బ్యాడ్మింటన్ క్రీడాపోటీలతో పాటు సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. ఎంఈఓ పి.సుభాన్, స్థానిక జెడ్పీపాఠవాల హెచ్ఎం మధుసూధనరావు, పీఈటీలు పాల్గొన్నారు. అనంతరం స్థానిక మహిళా సామాఖ్య భవనంలో అంతర్జాతీయ దినోత్సవం సమావేశం నిర్వహించారు. ముందుగా సావిత్రి బాయి చిత్రపటానికి పూల మాలలువేసి ఘనంగా నివాళ్ళుఅర్పించారు. మహిళావక్తలు మాట్లాడుతూ అన్నిరంగాలలో మహిళలు రాణిస్తున్నారనీ, తమ ప్రతిభను చాటుకొంటునా ్నమన్నారు. సమాజంలో నెలకొన్న సమస్యలను ధైర్యంగా ఎదుర్కొంవాలనీ తెలిపారు. చిన్నారుల నృత్యం అకట్టుకుంది. ఎంపిడిఓ సుమిత్రమ్మ,ఉపాధ్యాయినీలను దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించేశారు. ఈనేపథ్యంలో ఎఈఓ సుభాన్ నుసన్మానించారు. క్రీడాపోటీలలో వితేజలైన ఉపాధ్యాయినీలకు మెమోంటాలను అందజేశారు. ఈ

కార్యక్రమంలో ఎపిఎం కళావతి, ఉపాధ్యాఇనీ ఉపాధ్యాయులు, పీఈటీలు, తదితరులు పాల్గొన్నారు.

ఎందరో త్యాగఫలితంగా మహిళలకు సమానహక్కులు :

ఎంతోమంది మహిళాల త్యాగఫలితంగా సమాన హక్కులు పొందుతున్నారనీ, పగిడ్యాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ అనిల్‌కుమార్, ఆయుర్వేదిక్ డాక్టర్ చందన అన్నారు. మహిళల హక్కుల కోసం, పనిదినాలకోసం, ఓటుహక్కుకోసం సమానత్వం కోసం ఉద్యమాల ద్వారా మహిళలకు సమాన హక్కులు వచ్చాయన్నారు. మహాత్మా జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలే, అంబేద్కర్ లాంటి నాయకులు పురుషులతోపాటు మహిళలకు సమాన హక్కుల కోసం పాటుపడ్డార న్నారు. పూలే , సావిత్రిపూలే మహిళలకోసం ప్రత్యేకంగా దేశంలో పాఠశాలలను స్థాపించారన్నారు. దేశంలో ప్రథమమహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి అన్నారు. మహిళలు ఇంటో ్లపని, మరోకవైపు ఉద్యోగం చేస్తూ రెండింటిలోను రాణిసున్నారన్నారు. తల్లిగాను చల్లిగాను, అమ్మగాను పలుబాద్యతలను నిర్వహిస్తున్న మహిళా మనుల సేవలు అభినందనీయమన్నారు.వారి శ్రమకు విలువకట్టలేమనీ వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ అన్నారు. ఆయన అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణమూర్తి పిహెచ్ఎన్‌లు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు , ప్రాథమిక ఆరోగ్యకేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

లైన్‌మెన్ల సేవలు.. మరువలేనివి

- విద్యుత్ శాఖ డిప్యూటీ ఇంజనీర్ పురుషోత్తం
- ఘనంగా విద్యుత్ లైనెమెన్ దినోత్సవం...

ఆదోనిటౌన్, మార్చి 07, ప్రభాతవార్త;

విద్యుత్ లైనెమెన్ దినోత్సవం సందర్భంగా శనివారం ఆదోనిలో విధులు నిర్వహిస్తున్న లైన్‌మెన్‌లను విద్యుత్ శాఖ డిప్యూటీ ఇంజనీర్ పురుషోత్తం సన్మానించారు. లైన్‌మెన్ దినోత్సవం సందర్భంగా ఆదోని డీ2 సెక్షన్‌లో విధులు నిర్వహిస్తున్న లైన్‌మెన్‌లకు డిప్యూటీ ఈఈ పురుషోత్తం, అసిస్టెంట్ ఇంజనీర్ లోకేష్ శాలువాలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాను కరిగిపోతానని తెలిసి కూడా అందరికీ వెలుగునిచ్చేవాడే విద్యుత్‌లైన్ అని వారి సేవలను కొనియాడారు. ఎటువంటి సందర్భంలోనైనా చిన్నపాటి నిర్లక్ష్యం వహించకుండా లైన్‌మెన్‌లకు సేఫ్టీ లైన్‌లలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. లైన్‌మెన్ల సేవలు మరువలేనివన్నారు.

మోడల్ స్కూలల్‌విద్యార్థుల ఎక్స్‌పోజర్ విజిట్

గడివేముల, మార్చి 07, ప్రభాతవార్త;

మండలకేంద్రమైన గడివేములలోని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రీ-వొకేషనల్ విద్యలో భాగంగా నంద్యాలలోని అగ్రికల్చరల్ రీసెర్చ్ సెంటర్, నేషనల్ సీడ్ కార్పొరేషన్‌ను సందర్శించారు. ఈ ఎక్స్‌పోజర్ విజిట్ ద్వారా విద్యార్థులకు వ్యవసాయ పరిశోధనలు, విత్తనాల ఉత్పత్తి, వాటి ప్రాముఖ్యత గురించి ప్రత్యక్ష అవగాహన కల్పించారు. అగ్రికల్చరల్ రీసెర్చ్ సెంటర్‌లో డాక్టర్. ఎ.మల్లేశ్వరరెడ్డి సీనియర్ శాస్త్రవేత్త విద్యార్థులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, కొత్త పంట రకాలు, పరిశోధనల ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. అలాగే నేషనల్ సీడ్ కార్పొరేషన్ ఏరియా మేనేజర్ మోహన్‌రాజ్ మంచి నాణ్యత గల విత్తనాల ఎంపిక, ఉత్పత్తి, రైతులకు వాటి పంపిణీ విధానం గురించి విద్యార్థులకు వివరించి మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు వ్యవసాయ రంగంలో ఉన్న అవకాశాలు మరియు పరిశోధనలపై విలువైన సమాచారం పొందారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని అనేక ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జెడ్.శైలజ మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్య పుస్తకాలతో పాటు ప్రాక్టికల్ పరిజ్ఞానం కూడా పొందడం చాలా అవసరమని తెలిపారు. ఇలాంటి ఎక్స్‌పోజర్ విజిట్లు విద్యార్థుల్లో కొత్త ఆలోచనలు, అవగాహన పెంపొందించడానికి ఉపయోగ పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు తమ హక్కులు సాధించుకోవాలి

కర్నూలు విద్య, మార్చి 7, ప్రభాతవార్తః

మహిళలు మానసిక, శారీరక, ఆరోగ్యం, ధైర్యం నిర్ణయాత్మక శక్తి విషయాల్లో కుటుంబంలో తమ హక్కులు సాధించుకోవాలని మహిళా సాధికారక విభాగ కన్వీనర్ సాజిదా బి అన్నారు. స్థానిక క్లస్టర్ యూనివర్శిటి పరిధిలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో 115వ అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఎం ఇందిరాశాంతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జన విజ్ఞానవేదిక రాష్ట్ర కార్యదర్శి సుజాత మాట్లాడుతూ మహిళా దినోత్స వం అంటే వేడుక కాదని ఇది 20వ శతాబ్దపు శ్రామిక మహిళల పోరాట ఫలితం అన్నారు. దేశ్యాప్తంగా ఎన్‌సిఆర్‌బి నివేదిక ప్రకారం దేశంలో మహిళల మిస్సింగ్ కేసులు పెరగడం కలవరపరుస్తుందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ జె హేమంత్ మాట్లాడుతూ ఇంట్లో పెంపకం ద్వారానే పిల్లల్లో మంచి విలువలు ఏర్పడతాయని తల్లి దండ్రులు, అడ, మగ పిల్లలిద్దరిని సమానంగా చూడాలన్నారు. ఐక్యూఏసీ కోఆర్డినేటర్ సయ్యదా ఫకృన్నీసా బేగం మాట్లాడుతూ పితృస్వామ్య వ్యవస్థల్లో అడ్డంకులున్నప్పటికి మహిళలు అన్నిరంగాల్లో ముందుకెళ్తున్నారన్నారు. రాజనీతి శాస్త్ర విభాగపు అధ్యాపకురాలు నాగరత్న మాట్లాడుతూ 2026వ సంవత్సరం మహిళా దినోత్స వం థీమ్ బాలికలు, మహిళలు అందరికి హక్కులు, న్యాయం, చర్య అందించడం అన్నారు. చట్టాలు కేవలం కాగితాలకే పరిమితం కారాదని వాస్తవంలో అమలులోకి వచ్చినప్పుడే నిజమైన సాధికారత సాధించవచ్చన్నారు. మహిళా దినోత్స వం సందర్భంగా అధ్యాపకులకు, విద్యార్థినిలకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో డా.సుజాత, డి శశికళ, కుమారి మోహన్ జహోన్, మీనాక్షి, హేమలత, అశ్విని, బ్యూల వెంకటస్వామి, మాదన్న, డా.నాగన్న, లక్ష్మణ గుప్త, షేక్ బాషా, మోహినుద్దిన్, జి శ్రీనివాస్, డా.ధర్మంద్ర తదితరులు పాల్గొన్నారు.

పొలంలో మంటలు ఆర్పబోయి రైతు మృతి

తుగ్గలి,మార్చి 7,ప్రభాతవార్త:

మండల పరిదిలోని జి.ఎర్రగుడి గ్రామానికి చెందిన వెంకటరాముడు(55) అనే రైతు శనివారం ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని మృతి చెందాడు. జొన్నగిరి ఎస్సై మల్లికార్జున తెలిపిన వివరాలు మేరకు జి.ఎర్రగుడికి చెందిన రైతు ఉదయం తన పొలంలో ఉన్న కందికొయ్యలను తగలబెట్టడంతో గాలి దాటికి ఆ మంటలు పక్కనే ఉన్న పక్కీరప్ప అనే రైతుకు చెందిన మొక్కజొన్న చేనుకు వేగంగా మంటలు విస్తరించాయి. పక్క పొలం కాలకుండా ఆర్పే ప్రయత్నంలో మృతుడు తీవ్రంగా శ్రమించాడు. ఈ క్రమంలో ఆయన మంటలలో శరీరం కాలి తీవ్రగాయాలు అయ్యాయి. ఇది గమనించిన స్థానికులు, కుటుంబ సభ్యులుచికిత్స నిమిత్తం గుత్తి ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతు కోలుకోలేక మృతిచెందినట్లు ఎఇ తెలిపారు. మృతుడికి ఇద్దరు సంతానం కలరు. మృతుడి భార్య పుల్లమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కుందూ నదిలో వ్యక్తి గల్లంతు

కోవెలకుంట్ల, మార్చి 7,ప్రభాతవార్త

కోవెలకుంట్ల పట్టణ శివారుల్లో ఉన్న కుందూనదిలో వ్యక్తి గల్లంతు అయినట్లు యస్ఐ మల్లికార్జునరెడ్డి చెప్పారు. అయన తెలిపిన వివరాల మేరకు కోవెలకుంట్ల పట్టణంలోని గాందీనగరుకు చెందిన రవికుమారు (40) అనే వ్యక్తి బేల్‌దారీ పని చేస్తు జీవనము సాగిస్తున్నాడు, అందులో బాగంగా శనివారము కూలీ పని వెళ్లతూ పూల్‌గా మద్యం సేవించాడని చెప్పారు. అమద్య మత్తు దిగేందుకు కుందూనదిలో స్నానము చేయడానికి వెళ్లి అక్కడ స్నానము చేస్తు నదిలో గల్లంతు అయ్యాడని చెప్పారు.ఇతనికి భార్య పిల్లలు ఉన్నారు. వారి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు చెప్పారు. అలాగే ఈతగాళ్ల సహాయంతోకుందూ వెంటగాలింపు చర్యలు చేపట్టామని యస్ఐ చెప్పారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ఆలూరు,మార్చి 7,ప్రభాతవార్త:

మండల పరిదిలోని అరికేర గ్రామంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై కటికే వలి (45) మృతి చెందాడు. శనివారం రోజువారి పనులలో ఉండగా విద్యుత్ తీగలు తగలడంతో అక్కడికక్కడే కుప్పకూలి పోయాడు. ఇది గమనించిన చుట్టుప్రక్కల వారు రక్షించేందుకు ప్రయత్నం చేసినప్పటికి అప్పటికే ఆయన మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కుటుంబానికి పెద్ద దిక్కు కోల్పోవడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

ప్రమాదవశాత్తు చీరెకు నిప్పంటుకొని వృద్దురాలు మృతి

పాములపాడు, మార్చి 7, ప్రభాతవార్తః

ప్రమాదవశాత్తు చీరెకు నిప్పంటుకొని వృద్దురాలు మృతిచెందిన సంఘటన వానాల గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ తిరుపాలు తెలిపిన వివరాల మేరకు ఆకుల లక్ష్మీదేవి (80) అనే మహిళది చిందుకూరు గ్రామం కాగ ఆమె ఒకే కూతురును వానాల గ్రామానికి ఇచ్చిన వివాహం చేసింది, కోడుకులు లేకపోవడంతో గత కొంతకాలంగా కూతురు వద్దనే ఉంది. శుక్రవారం రాత్రి చలిమంట వేసుకునేందుకు నిప్పంటించే క్రమంలో లక్ష్మీదేవి చీరెకు నిప్పంటుకొని గాయాలు కాగ కుటుంబ సభ్యులు వైద్యశాలకు తరలించారు. కోలుకోలేక ఆమె మృతిచెందారు. ఈఘటనపై మృతురాలి మనువడు బాలకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమెదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలలిపారు.

నూతన పైపులైన్‌ను పరిశీలించిన ఎంపీపీ

బేతంచెర్ల, మార్చి 7, ప్రభాతవార్తః

మండల పరిధిలోని నాగమ్మల కుంట గ్రామంలో రూ.2లక్షలతో వేస్తున్న నూతన తాగునీటి పైపులైన్‌ను మండల అధ్యక్షుడు బుగ్గన నాగభూషణం రెడ్డి శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వేసవిలో తాగునీటి ఎద్దడి ఉండకూడదనే ఉద్దేశంతో నూతన పైపులైన్ వేయడం జరుగుతుందన్నారు. అలాగే గోరుకల్లు రిజర్వాయర్ ద్వారా వచ్చిన నీటిని ఓవర్‌హెడ్ ట్యాంకుకు సప్లయి చేయడంతో తాగునీటి సమస్య పూర్తిగా పరిష్కారం అంవుతుందని ఆయన అన్నారు. ఆయనతో పాటు సర్పంచ్ ప్రమిలమ్మ, శ్రీనాధ్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.